'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు కోరారు.బుధవారం పట్టణంలోని నాల్గో వార్డులో నిర్వహిస్తున్న క్యాంపు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు.పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో వార్డులలో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మున్సిపాలిటీ సిబ్బంది కూడా ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మొలకలపల్లి రాంగోపాల్,డాక్టర్ సుష్మ ఇందిరాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 02 ఫిబ్రవరి 2023

ఎల్‌ఓసీ చెక్కును అందజేత

నవతెలంగాణ-మోటకొండూరు



ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి బుధవారం హైదరాబాదులో మండలంలోని చందేపల్లి గ్రామానికి చెందిన గూడూరు నరేందర్ రెడ్డికి రూ.3లక్షల ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వల్ల వెంకటరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ..నిరాశే...

- విద్య, వైద్యం, ఉపాధికి నిధులు కరువు
- సబ్సిడీలు తగ్గింపుతో ప్రజలపై భారం
- పేదలు, మధ్యతరగతి వారిపై భారం
- నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్








నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంట్ చివరి పూర్తి బడ్జెట్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిరాశ కలిగించింది. ఎన్నో ఆశలతో ఎదురుచూసిన రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థులకు ఉపయోగం కలిగించే అంశాలను బడ్జెట్‌లో పొందపరచలేదు. ప్రాముఖ్యత గల రంగాలకు గతంలో కంటే తక్కువ నిధులు కేటాయించడం, ఉన్న రాయితీలు తగ్గించడంతో ప్రజలపై మరింత భారంపడే అవకాశం కనిపిస్తుంది. వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు వివక్ష చూపింది. ప్రధానంగా కరువుతో అల్లాడుతున్న గ్రామీణ కూలీలకు ఉపాధి హామీ చట్టం కింద పని దినాలు పెరుగుతాయనుకుంటే నిరాశ మిగిల్చింది. కనీసం ఈ పథకానికి నిధులు కూడా పెంచకపోవడంతో ఉపాధి కరువయ్యే పరిస్థితి నెలకొంది. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న విష్ణుపురం జగ్గయ్యపేట రైల్వే లైన్ ఊసే కనిపించలేదు. బీబీనగర్ ఎయిమ్స్‌కు అధిక నిధులు కేటాయించలేదు. ఎలక్ట్రికల్ పరికరాలైన టీవీ, మొబైల్ ఫోన్, కెమెరా లెన్స్, ఎలక్ట్రికల్ వాహనాలు ధరలు తగ్గగా టైర్లు, సిగరెట్లు, బంగారం, వెండి, వజ్రాలు ధరలు విపరీతంగా పెంచారు. సామాన్యులకు బంగారం వెండి మరింత ప్రియంగా మారింది. నేషనల్ డిజిటల్ పేరిట దేశాన్ని అప్పుల డిజిటల్‌గా మారుస్తున్నారని విపక్షాలు మండిపడుతున్నాయి. ప్రధానంగా రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, పేద, మధ్యతరగతి కుటుంబాలను పూర్తిగా విస్మరించారని ఆరోపిస్తున్నారు.


ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్
జూలకంటి రంగారెడ్డి(మాజీ ఎమ్మెల్యే)



2023-24 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను రూ.45,03,097 కోట్లతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా భారతదేశంలో దారిద్ర్యం లేకుండా చేస్తామని, పేదలు లేని భారత్‌ను ఏర్పాటు చేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఘనంగా ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రావాల్సిన వాటాను గణనీయంగా తగ్గించారు. గత సంవత్సరం రాష్ట్రాల నుండి వచ్చే పన్నుల్లో కేంద్రం 42శాతం తిరిగి రాష్ట్రాలకు ఇవ్వగా, గత ఏడాది నుండి 41 శాతానికి తగ్గించింది. తెలంగాణకు 2.133 శాతం మాత్రమే తిరిగి వస్తుంది. అవికూడా సకాలంలో ఇవ్వడం లేదు.15వ ఫైనాన్స్ కమిషన్ కేటాయించిన ప్రకృతివైపరీత్యాల పరిహారం, స్థానిక సంస్థల నిధులు, మున్సిపాలిటీలకు ఇచ్చే నిధులు, ఉన్నత విద్య ఆరోగ్యం తదితర రంగాలకు కేంద్రం నుండి రావాల్సిన నిధుల్లో రాష్ట్రానికి కోత పెట్టారు. రాష్ట్రంలో సాగునీటి వనరులకు నిధులు ఇవ్వాలని కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తుంది. పైగా రాష్ట్ర నదులపై కేంద్రం బోర్డులు వేసి తన ఆధీనంలోకి తీసుకుంది. ప్రస్తుతం నిర్మాణాలు ఆగిపోయాయి. రాష్ట్రానికి మంజూరు చేసిన రైల్వేలైన్లకు నిధుల కేటాయింపు తగ్గింది. దశాబ్దాల తరబడి మంజూరైన కొన్ని పనులు పెండింగ్‌లోనే వుండిపోయాయి. కేంద్రం రాష్ట్రంపై కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నట్లు ఈ బడ్జెట్‌లో స్పష్టమైంది. ఈ బడ్జెట్‌లో రూ.10,79,971 కోట్లు (24శాతం) వడ్డీలకిందనే చెల్లిస్తున్నారు. స్వదేశీ, విదేశీ అప్పులు కలిపి రూ.137లక్షల కోట్లకు చేరుకున్నట్లు ఎకనమిక్ సర్వే తెలుపుతున్నది. 2025నాటికి 5ట్రిలియన్ డాలర్ల దేశ స్థూల ఉత్పత్తిని సాధిస్తామని ప్రధాని మోడీ అనేకసార్లు ప్రకటించారు. రానున్న రెండేళ్ళలో రెట్టింపు స్థూల ఉత్పత్తి పెరుగుతుందా? ఈ యేడాది దేశ వృద్ధిరేటు 7శాతం ఉన్నట్టు చెపుతూనే 2023-24లో 6.5శాతానికి తగ్గుతుందని ఆర్థికమంత్రి చెప్పారు. ఈ స్థితిలో దేశాభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది?

ఉపాధిహామి చట్టానికి 2022-23లో 89,400 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో 2023-24కు 60,000 కోట్లకే పరిమితం చేశారు. అలాగే ఆహార సబ్సిడీని గత సంవత్సరంపై 50శాతం తగ్గించారు. గ్యాస్‌పై సబ్సిడీని తగ్గించారు. ఆకలి సూచికలో భారతదేశం 191 దేశాల్లో 140వ స్థానాన్ని ఆక్రమించింది. విద్యలో 33వ స్థానం, ఆరోగ్యంలో 66వ స్థానం ఉన్న దేశం అభివృద్ధి కావడానికి ప్రస్తుత బడ్జెట్ సహకరిస్తుందా? ప్రజలు దారిద్ర్యంలోకి వెళుతున్నప్పటికీ కార్పొరేట్లకు మాత్రం ఎన్‌పీఏల పేరుతో రూ.12లక్షల కోట్లు రుణాలు రద్దు చేశారు. కరోనా సందర్భంగా గ్రామాలకు తిరిగి వచ్చిన వలస కార్మికులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైంది. కేంద్ర ఆర్థిక˘మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరికాన్ని రూపుమాపేదిగా లేదు. తెలంగాణ రాష్ట్రానికి మరోసారి అన్యాయం చేసే విధంగా ఉంది.

వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్రం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించడానికి బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటన చేయలేదు. వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరగడం, పంటల దిగుబడులు తగ్గడంతో రైతాంగం తీవ్రంగా అప్పుల ఊబిలో కూర్కుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పంటలకు గతంలో మద్దతు ధరల చట్టం చేస్తామని ప్రకటించిన నేటి బడ్జెట్‌లో ప్రస్తావించ లేదని విమర్శించారు. అన్ని వ్యవసాయ పంటలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి. డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఎరువులపై సబ్సిడీలు తగ్గించడం ద్వారా ప్రజలపై మరింత భారం వేశారు. తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి బడ్జెట్లో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ సంస్థల్లో సుమారు 15 లక్షల పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికి వాటిని భర్తీ చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. కీలక రంగాలైన విద్య, ప్రజా వైద్యానికి ఎలాంటి కేటాయింపులు పెంచకపోవడం దారుణం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న అన్ని రైల్వే స్టేషన్స్ ఆధునీకరణ, బీబీనగర్ నుండి నడికుడి వరకు డబ్లింగ్ పనులు గురించి ప్రస్తావించకపోవడం, కాజీపేట నుండి మాచర్ల వరకు గతంలో ప్రతిపాదించిన రైల్వే లైన్‌కు నిధులు కేటాయించకపోవడం శోచనీయం.

మొత్తం బడ్జెట్‌ను పరిశీలిస్తే పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేదిగా ఉంది. పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ బడ్జెట్లో అనేక భారాలు వేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత దెబ్బతీసే విధంగా ఈ బడ్జెట్ ఉంది. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదు. ఇది ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్. ఈ బడ్జెట్‌కి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని, నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

బడ్జెట్లో జిల్లాకు అన్యాయం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



భువనగిరి : యాదాద్రి జిల్లా వరా ప్రసాదిని అయినా మూసి కాల్వప్రక్షాలనకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయింపులు లేదు. చాల సందర్భాలలో హైదరాబాద్ నుండి రాయగిరి వరకు ఎంఎంటీఎస్ అని చెప్పిన కేంద్రం ఈ బడ్జెట్ లో అ ప్రస్తావన లేదు. ఎయిమ్స్‌కు సంపూర్ణ నిధులు కేటాయించలేదు. రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసిన విధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ హోదా ప్రస్తావన చేయలేదు. ఎత్తిపోతల పథకం జాతీయ హోదా ఇస్తే యాదాద్రి భువనగిరి జిల్లా కూడా నీటి సౌకర్యం పెరిగే అవకాశం ఉంది. ఆహార సబ్సిడీ 50శాతం తగ్గించారు. గ్యాస్ సబ్సిడీ తగ్గించారు. ఉపాధి హామీ పథకం కింద నిధుల కేటాయింపులో తగ్గుదల చేశారు. చేసిన అప్పులకు చెల్లింపులకు అధిక నిధులు కేటాయించారు. ఇది పేద మధ్యతరగతి ప్రజల బడ్జెట్ కాదు. అదాని,అంబానీ ల శక్తుల బడ్జెట్.

ప్రజావ్యతిరేక బడ్జెట్
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి- మల్లు నాగార్జునరెడ్డి, సూర్యాపేట



సూర్యాపేట :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోపభూయిష్టంగా ఉంది.ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్.ప్రభుత్వ ఖర్చును తగ్గించుకోకుండా పన్నుల వసూళ్ల ప్రతిపాదనను పెంచడం పద్ధతి కాదు.ద్రవ్య లోటు 4శాతం లోపు తీ స˘ ు క˘ ు ంా ఎా లి ్స ఉంది.ద్రవోల్బణాన్ని సురక్షిత జోన్‌లోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టలేదు.పన్నుల రూపేణా కొత్తగా ప్రజలపై రూ.3000 కోట్ల భారం,పెట్రోల్, డీజిల్‌పై పన్నుల తగ్గింపు ఊసే లేదు.వైద్య ఆరోగ్య రంగాలకు కేటాయింపులు ఆశాజనకంగా లేవు.లేఆఫ్‌లు జరుగుతున్న తరుణంలో ఉద్యోగ రంగంలో ఉపాధి రక్షణపై ప్రస్తావనే లేదు.కంపెనీలలో పెట్టుబడులు, ఈక్విటీలు, మొదలగు వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రస్తావనే లేకపోవడమంటే కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్నట్టుగా ఉంది.వజ్రాల తయారీ రంగానికి మాత్రమే ప్రోత్సాహకాలు కేటాయింపు చేసి గుజరాత్ వ్యాపారులను దృష్టిలో పెట్టుకొని చేసిన్నట్టుగా ఉంది.ప్రజల కొనుగోలు శక్తి పెరిగి వస్తు సేవల వినియోగం పెరగడం వల్ల ఆర్థిక వృద్ధి జరిగింది కానీ కేంద్రం ప్రభుత్వంతో కాదు. బడ్జెట్‌లో సంపన్నవర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.

అంకెల గారడీగా కేంద్ర బడ్జెట్
శంకర్ నాయక్ (కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు) ,మిర్యాలగూడ

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగానే ఉంది. చిట్టాపద్దులో అంకెలు చూపించుకోవడం తప్ప వాటిని ఖర్చు చేసే పరిస్థితి కల్పించడం లేదు. గతేడాది కేటాయించిన బడ్జెట్ నిధులు కూడా సక్రమంగా ఖర్చు చేయలేదు. సామాన్యులకు ఉపయోగపడే విధంగా కేంద్ర బడ్జెట్ లేదు. ఉన్న సబ్సిడీలు ఎత్తివేయడం, కీలక రంగాల పట్ల నిర్లక్ష్యం చూపడం ప్రజలపై భారం మోపే విధంగా ఉంది. డిజిటల్ ఇండియా పేరుతో అప్పుల ఇండియాగా మార్చుతున్నారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారు. కార్పొరేట్ వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా బడ్జెట్ ఉంది. పేద, మధ్యతరగతి రంగాల వారిని ఈ బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు. దేశంలో కీలకంగా మారిన వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయకపోవడం శోచనీయం.

కేంద్ర బడ్జెట్ లో జిల్లాకు ఒరిగిందేమీ లేదు
డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు ఒరిగిందేమీ లేదు. రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయమైన యాదాద్రి కి ఎంఎంటిఎస్ తీసుకొస్తాన్ని పలుమార్లు చెప్పిన బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు లేవు. నార్త్ ఇండియాలో సబర్మతి, గంగా ప్రక్షాళన పేరుమీద కోట్లాది రూపాలు ఖర్చుపెట్టారు. కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసి కాలుష్యంతో ఇక్కడి ప్రజలు, పశు ,పక్షాదులు చనిపోతున్న నిధులు కేటాయించడంలో వివక్షత. నడికుడు రైలు మార్గంలో మరిన్ని నిధులు కేటాయించి ఆధునికరణ చేయడంలో విఫలం కేంద్రానికి ఈ జిల్లా అభివృద్ధి పట్ల కనీస చిత్తశు ద్ధి లేదు.



బీజేపీ మతోన్మాద పాలనపై
ప్రజలు ఓటు ద్వారా గుణపం దింపాలి

- సీపీఐ(ఎం) మండల కార్యాలయ శంకుస్థాపనలో

కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ -తుర్కపల్లి

కేంద్రం ప్రజాకంటక మతోన్మాద పాలనపై ప్రజలు ఓటు ద్వారా గుణపం దింపాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయ శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా హాజరైన చెరుపల్లి సీతారాములు, పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశంలతో కలిసి శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ...కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా పని చేయాలని సూచించారు. ప్రజలను మతం పేరుతో చీల్చుతూ దేశ సంపదను మొత్తం కార్పొరేట్‌లకు కట్టబెడుతూ అదానీని ప్రపంచ ధనికులులలో మూడో స్థానంలో నిలబెట్టిన ఘనత బీజేపీ నరేంద్ర మోడీదని విమర్శించారు.నరేంద్రమోదీ నిజస్వరూపం గుజరాత్ మరణకాండకు కారణమని తెలియజేస్తూ బీబీసీ డాక్యుమెంటరీ విడుదల చేసిందని దాన్ని బీజేపీ రాద్ధాంతం చేస్తుందని తెలిపారు.మోడీ ప్రధానమంత్రి కాక ముందు మాములు వ్యాపార వేత్తగా ఉన్న గౌతమ్ అధానీ నేడు 12లక్షల కోట్లకు చేరుకున్నాడని ఇలా ఒకశాతం మంది వద్దనే దేశంలో 70 కోట్ల మంది ప్రజలకు సమానమైన ఆస్తులు ఉన్నాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగా మారారని ధనికులు మాత్రం మరింత ధనవంతులుగా అవతరించారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలను నిత్యం చైతన్య వంతం చేసే పనిలో కమ్యూనిస్టు కార్యకర్తలు ఉండాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం)లో చేరికలు

ముల్కలపల్లి నుండి గతంలో ఎంపీటీసీగా పోటిచేసిన భూక్య లక్ష్మీ భూక్య శ్రీను నాయక్‌లో సీపీఐ(ఎం)లో చేరారు. వారికి చెరుపల్లి, జహంగీర్ పార్టీ కండువాలకు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య రాజు,నాయకులు తలారి మాతయ్య,దార్ల దుర్గయ్య,ఆవుల కళమ్మ,వెంకటేశం,నాగరాజు, మంత్రి నర్సింహ,కర్ణాకర్,పెంటయ్య,కాశయ్య సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం ప్రజా సంఘాల నాయకులు గజం ఉప్పలయ్య తోటి సంజీవ గుండెబోయిన కృష్ణమూర్తి పల్లెపాటి చంద్రాసు మోత్కుపల్లి రఘు ముత్రాజ్ పల్లి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

కోదాడకు ప్రత్యేక ఆకర్షణగా లింగమంతుల స్వామి దేవాలయం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడకు ప్రత్యేక ఆకర్షణగా లింగమంతుల స్వామి దేవాలయం నిలుస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం పట్టణంలో లింగమంతుల స్వామి, దేవతామూర్తుల జీర్ణోద్ధారణ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.గత పాలకుల హయాంలో చరిత్ర కలిగిన ఆలయాలు శిథిలావస్థకు చేరి కనుమరుగు అయ్యే పరిస్థితికి వచ్చాయన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల మనోభావాలకు నిలయాలైన ఆలయాల అభివృద్ధికి రూ.లక్షల నిధులు కేటాయిస్తూ ఆలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నారన్నారు.ఆధ్యాత్మికతో సమాజంలో ధర్మ పరిరక్షణ జరుగుతుందన్నారు.విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ఆలయాలు పునాదులన్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, సాగర్ ఎమ్మెల్యే నోముల భరత్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావులు మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా నిర్మించిన లింగమంతుల స్వామి ఆలయం కోదాడకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు.ఆలయ నిర్మాణంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ చేసిన కృషి



ప్రశంసనీయమన్నారు.కాగా కోదాడ పెద్ద చెరువు పక్కన లింగమంతుల స్వామి ఆలయం కనుచూపు మేర నీళ్లతో చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. వేద పండితుల మంత్రాలతో భక్త జనసంద్రంతో దేవతామూర్తుల విగ్రహ పునర్‌ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.నియోజకవర్గవ్యాప్తంగా భక్తులు ఓ లింగా ,ఓ లింగా అంటూ ప్రతిష్ఠలో అత్యంత భక్తి ప్రపత్తులు, శ్రద్ధాసక్తులతో పాల్గొన్నారు.ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఇందిరా దంపతులు సకుటుంబ సపరివార సమేతంగా అభిషేకాలు,హోమాలు పూజలు యాగాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ వెంకటనారాయణగౌడ్, ఎంపీపీ చింత కవితరాధారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం తనిఖీ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటీ డీఎం హెచ్‌ఓ డాక్టర్ ప్రశాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు నిర్వహణ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి రోగులతో మాట్లాడారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఽఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్య అధికారి డాక్టర్ కాంచన పర్యవేక్షకులు ప్రపుల్ల దేవి నవీన్ ,సురేష్, కిరణ్, సునంద సాయి ప్రసన్న, సుగుణ వైద్య సిబ్బంది మరియు లలిత ,సంతోష జానకి ,అనిత ,ఐలమ్మ ,ప్రమీల పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య కూతురు శ్రీజ ఆలేరు గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న అమ్మ నాన్న లేని పేద విద్యార్థినులకు బుధవారం 10 దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీజను తోటి విద్యార్థులు అభినందించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ



ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విట్టల్ బాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 20వ వార్డు పెద్ద బండ సెంటర్‌లో ఉదయ్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, ఎస్ఎస్ డయాగ్నస్టిక్ సహకారంతో జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్ ,థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండీ. సలీమ్, జనమైత్రి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గాదే నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శివ లీల, సభ్యులు దశరథ, డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు అజీజ్, నోముల యాదయ్య, మన్నే శంకర్, సైదాచారీ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చెరువుగట్టులో ధోపోత్సవం పూర్ణాహుతి

నవ తెలంగాణ-నార్కట్ పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి పూర్ణాహుతి, ధోపోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో దేవదాస్ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, ఆలయ కార్య నిర్వహణ అధికారి నవీన్ ప్రధాన అర్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ సతీష్ శర్మ , ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వంశీ శంకర్ పాల్గొన్నారు.

కనీస వసతులు కల్పించడమే ఎర్ర జెండా లక్ష్యం

- అందరికి సమాన హక్కులు కల్పించాలి
- సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రతి ఒక్కరికి మౌలిక వసతులు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, అది కేవలం కమ్యూనిస్టు దేశాలలో రుజువు అవుతుందని, కనీస వసతులు కల్పించడమే ఎర్ర జెండా లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 800 కోట్ల జనాభా ఉన్న ప్రపంచంలో 160 కోట్ల పైగా జనాభా ఉన్న దేశాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని చెప్పారు. అక్కడ ప్రతి ఒక్కరికి ఉండటానికి ఇల్లు చేసుకోవడానికి పని, ఉచిత విద్య, వైద్యం అందించబడుతుందని, అందుకే ఆ దేశాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. వ్యక్తిగత సంక్షేమాలు కాకుండా విధానపరమైన సంక్షేమాలు అమలు చేయడం వల్ల దేశం అభివృద్ధి చెందటంతో పాటు ప్రజలు అభివృద్ధి చెందుతారని చెప్పారు. కానీ దేశంలో ప్రభుత్వ సంపదను, ఆస్తులను దోచుకునే పద్ధతిని పాలకుల అవలంబిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ బరితెగించి ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మతం, ఒకే నాయకుడు ఉండే విధానాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. వేలాది కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగగొట్టిన కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం అండగా ఉంటుందని విమర్శించారు. బీజేపీ కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొస్తుందని, కార్మికులు, రైతులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమానికి తూట్లు పొడిస్తే ఊరుకోబోమని, కార్మికులు బలమైన ఉద్యమాలు చేసి ప్రభుత్వాలకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. నిస్వార్థంగా సేవలందించే ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ రాజకీయ నాయకులుగా మారారని, ఓటర్లు నిస్వార్థంగా ఆలోచించి ప్రజాసేవ చేసే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. కార్మికులు, పేదలందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీరెట్లు పెంచాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచుకునేందుకు కార్మికులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గుర్తింపు కార్డులు, సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డబ్బికార్ మల్లేష్, భవనిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకులు బీఎం నాయుడు, సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి, రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు పాపిరెడ్డి, యూనియన్ అధ్యక్షులు మందరాజు, కార్యదర్శి సైదులునాయక్, అలీమ్, నాగుల్ మీరా, పాశం గోవర్ధన్‌రెడ్డి, బుజ్జిబాబు, అంకెపాక నాగరాజు, సయ్యద్ హైమద్, నగేష్, గౌస్, సోముసుందర్, ఉట్లపల్లి సైదులు, కొటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



ప్రభుత్వ పాఠశాలలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పన చేసి పాఠశాలలను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మనబడి, మనబస్తీ - మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వచ్చిందని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పన చేసి సకలవసతులు కల్పించిన నల్లగొండ పట్టణంలోని కతాల్ గూడ,, ఎంకేపీ పద్మనగర్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి,మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బాగు చేయడానికి సుమారు 7289 కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని, అన్ని పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లాలోని 517 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి మొదటి విడతలో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడం జరుగుతోందని, అందులో రాష్ట్రంలోనే అత్యధికంగా నేడు 13 పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి బిక్షపతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తాల పర్యవేక్షణలో రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను ఒకే రోజు ప్రారంభించే అవకాశం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ రమణాచారి, ఎంపీపీలు కరీం పాషా, విజయలక్ష్మి, జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, చిట్ల వెంకటేశం మండల విద్యాధికారులు నరసింహ, అరుంధతి, రాము, ప్రధానోపాధ్యాయులు తరాల పరమేశ్ యాదవ్, దమనేశ్వర రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : నిరుపేద వర్గాల విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే కార్యక్రమమే మన ఊరు మనబడి పథకమని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు పేర్కొన్నారు. మన ఊరు మనబడిలో భాగంగా పట్టణంలోని ప్రాథమిక పాఠశాల షాబునగర్, మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల ప్రాథమిక పాఠశాల పూర్తిస్థాయిలో ఆధునికరించబడిన పాఠశాలలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఆర్డీఓ చెన్నయ్య, ఎంపీపీలు నూకల సరళ హనుమంత్ రెడ్డి, పోకల శ్రీవిద్య రాజు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్ బంటు రమేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మాడ్గులపల్లీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, పాక్స్ చైర్మెన్ జేర్రిపోతల రాములు గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు మౌలాలి, సర్పంచ్లు మంగా యాదయ్య మారుతీ వెంకట్ రెడ్డి, గోవింద్‌రెడ్డి, యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ కనకారెడ్డి, గోపాల్ రెడ్డి, అంజిరెడ్డి, చింతకాయల సైదులు, వార్డ్ మెంబర్లు ఖాసిం, దనయ్య, వీరన్న, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, మండల అభివృద్ధి అధికారులు జ్యోతిలక్ష్మి, జితేందర్‌రెడ్డి, మండల విద్యాధికారి ఎం. బాలాజీ నాయక్, పంచాయతీరాజ్ డీఈ ఈ. వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



నార్కట్‌పల్లి : బడుగు బలహీన వర్గాలకు విద్యను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలను మన ఊరు మనబడి పథకం కింద ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ బడులు అన్ని హంగులతో రూపొందిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో మన ఊరు మన బడిలో భాగంగా రూ. 28 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను, 36 లక్షల వ్యయంతో మౌలిక వసతులను కల్పించిన నార్కట్‌పల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఖుష్బు గుప్తా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరెందర్ రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ విష్ణు వర్ధన్‌రావు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరిగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు మేడి పుష్పలత శంకర్, దూదిమెట్ల స్రవంతి, ఎంపీటీసీ దుబ్బాక పావని శ్రీధర్, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పాలమోహన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకట్ రెడ్డి, జీ.వెంకటరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేయాలి

- ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-నల్లగొండ



పట్టణంలోని 11వ వార్డులో డ్రయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య కోరారు. బుధవారం కతాలగూడెం ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి సీపీఐ(ఎం) 11వ వార్డు శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సీసీ రోడ్లు వేసి డ్రయినేజీ నిర్మాణం చేయకపోవడంతో మురికి నీరు రోడ్లపై ప్రవహించి తీవ్ర అసౌకర్యం జరుగుతుందన్నారు. కతాలగూడెం నుండి వయా మామిళ్లగూడెం రాజీవ్ గృహకల్ప వరకు ఉన్న రోడ్డు పూర్తిగా గుంతల మయం అయిందని దానిపై డాంబర్ రోడ్డు వేయాలని కోరారు. సాగర్ ఎక్స్ రోడ్ నుండి కతాల గూడెం వరకు నాలుగు వరుసల రహదారి, సెంటర్ లైటింగ్ నిర్మాణం చేయాలని, అర్బన్ కాలనీ గ్రౌండ్లో ఉన్న అర్బన్ క్రీడా ప్రాంగణంలో పెద్ద బండరాయి ఉన్నదని దానిని తొలగించి పూర్తిస్థాయి క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని కోరారు. కతాల గూడెం లో ఉన్న స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేసి మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. సమ భావన మహిళా సంఘాలకు భవనం నిర్మించాలని కోరారు. వార్డు విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను విస్తీర్ణానికి అనుగుణంగా 20 మందిని తగ్గకుండా ఇవ్వాలని, నిరంతరాయంగా మంచినీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, అర్బన్ కాలనీలో నిరుపేదలు ఉన్నందున ఇంటి పన్నులు తగ్గించాలని కోరారు. ఇంటి పన్ను కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి యజమాని పేరు లేకుండా ఇంటి పన్ను ఇవ్వడం సరికాదని, ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్నుల నోటీసు పంపిణీ చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకొని పక్షంలో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, బూతం అరుణ, పనస చంద్రయ్య, దండంపల్లి యాదయ్య, మారయ్య, పామనగుండ్ల కళమ్మ, పజ్జూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులు తెలంగాణ రైతు సంఘంలో చేరండి

- రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ



రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటం చేసేందుకు కౌలు రైతులు తెలంగాణ రైతు సంఘంలో చేరండి అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వం కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హత కలిగిన వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు తప్పనిసరిగా ఇవ్వాలని, ఇంటి స్థలం కలిగిన ప్రతి నిరుపేదకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న మర్రిగూడ తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం అర్హత కలిగిన ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గిరి వెంకటయ్య, గడగోటి వెంకటేష్, ఏర్పుల దుర్గమ్మ, పగిళ్ల రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

మందడి నరసింహారెడ్డికి నివాళ్లు

నవతెలంగాణ-చండూర్



సీపీఐ కార్యవర్గ సభ్యులు మందడి నరసింహారెడ్డి (54) బుధవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి సుపరిచితుడైన నరసింహారెడ్డి అమరుడు కావడం చాలా బాధాకరమన్నారు. ఉద్యమ రథసారథి అన్నా అని అంటే నేనున్నానంటూ ముందుకు నడిచిన నర్సింహారెడ్డికి జోహార్లు అన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, సీపీఎం మండల కార్యదర్శి మోగదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, చిట్టిమల్ల లింగయ్య, పాశం, లింగయ్య మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులసాధనలో ఎస్ఎఫ్ఐదే కీలక పాత్ర

- మాజీశాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-దామరచర్ల

విద్యార్థుల హక్కుల సాధనలో ఎస్ఎఫ్ఐ కీలక పాత్రను పోషిస్తుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చెప్పారు. దామరచర్లలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు బుధవారంతో మూడవ రోజుకు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన అతిథిగా హజాయి మాట్లాడారు. విద్యారంగంపై మతోన్మాద శక్తుల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందన్నారు. దేశంలో బీజేపీ తీసుకువస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఈ రోజు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ విజయకేతనం ఏగరవేస్తుందంటే కారణం నిత్యం విద్యా రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు చేయడం వల్లనే అన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్నారు. చరిత్రను పాలకులు మరిచి పోవద్దని చెప్పారు. రాష్ట్రంలో జరుగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి 30శాతం నిదులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలు అన్ని విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. బంగారు తెలంగాణలో బంగారు భవిష్యత్ కలిగిన విద్యార్థులు సరైన బాటలో నడావాలంటే ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం బకాయిలో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు, రీయింబర్స్ విడుదల జ్యాపం చేయకుండా తక్షణమే నిధులు విడుదల చేయాలని, పేధ, మధ్యతరగతి విద్యార్థుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్రఅధ్యక్షుడు కోట రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వేంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వినోద్‌నాయక్, గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు పాపనాయక్, సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్ కోటి రెడ్డి, ఎస్ఎఫ్ఐ మాజి రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను నాయక్, నల్లగోండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వదుద్, జగన్ నాయక్, వీరన్న సూర్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

3న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ



అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, స్థలం ఉన్న పేదల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈనెల 3న తాసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఐద్వా, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శులు భూతం అరుణ కుమారి, గుండాల నరేష్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో పట్టణ ప్రజాసంఘాల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేసి మెమొరండాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపు మేరకు ఫిబ్రవరి 3న నల్లగొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలో అర్హత కలిగిన పేదలందరూ ఫిబ్రవరి 3న నల్లగొండ తాసిల్దార్ కార్యాలయం ముందు, ఫిబ్రవరి 9న హైదరాబాద్ ఇందిర పార్కు దగ్గర జరిగే ధర్నాలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ, ఐద్వా డీవైఎఫ్ఐ సంఘాల పట్టణ నాయకులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, సాగర్ల మల్లయ్య, దాసోజు ప్రభుచారి తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారుల సేవలు అభినందనీయం

- అక్కనపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల, సిబ్బంది సేవలు అభినందనీయమని ఆ గ్రామ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ పేర్కొన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం గ్రామంలో పూర్తయిన సందర్భంగా ఆయన వైద్య సిబ్బందిని శాలువాలతో సన్మానించి, వారు చేసిన సేవలను కొనియాడారు. అక్కనపల్లి గ్రామ పరిధిలో కంటివెలుగు కార్యక్రమంలో మొత్తం 1184 మందికి స్క్రీనింగ్ చేసినట్లు చెప్పారు. వారిలో 188 మందికి రీడింగ్ గ్లాసెస్, 140 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాస్సెస్ అందించారని పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీగా వెంకటగిరి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ డీఎస్పీగా వెంకటగిరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వరరావు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. వెంకటేశ్వరరావు ఖమ్మం టాస్క్ ఫోర్స్ విభాగానికి బదిలీ కాగా హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన వెంకటగిరి బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. ఫ్రెండ్లీ పోలీసులను కొనసాగిస్తామని, పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అంతకుముందు సీఐలు రాఘవేందర్, సురేష్, సత్యనారాయణ, ఎస్ఐలు నరసింహులు, కోటేష్, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, పరమేష్, నరేష్, ఇతర పోలీసు సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

నందికొండలో అవిశ్వాసం దిశగా అడుగులు

- అదనపు కలెక్టర్‌కు నోటీసు అందజేసిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



నల్లగొండ జిల్లా మున్సిపాలిటీలలో అవిశ్వాస తీర్మానాల సెగలు క్రమంగా పెరుగుతున్నాయి. గత సోమవారం చండూరు మున్సిపాలిటీలో మొదలైన అవిశ్వాస ప్రతిపాదనల అసమతి సెగ నేడు నందికొండ (నాగార్జునసాగర్)ను తాకింది. చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్ మినహా10 మంది మున్సిపల్ కౌన్సిలర్ల సంఖ్య ఉన్న ఈ మున్సిపాలిటీలో గత నాలుగు నెలల క్రితం సత్తెమ్మ అనే కౌన్సిలర్ గుండెపోటుతో మరణించగా ఇంకా 9 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అసమ్మతి వర్గానికి చెందిన ఏడుగురు బీఆర్ఎస్, ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రస్తుత చైర్ పర్సన్ కర్నే అనుష రెడ్డి, వైస్ చైర్మెన్ మందా రఘువీర్‌లపై అవిశ్వాసాన్ని కోరుతున్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్ చైర్మెన్‌లపై అవిశ్వాసాన్ని ప్రతిపాదిస్తూ బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తాకు నోటీసులు అందజేశారు.

నిధుల దుర్వినియోగం వల్లే...

అక్కడ ఆస్తి పన్ను ఉండదు.. కొత్త నిర్మాణాలు ఉండవు. గ్రామపంచాయతీ కూడా కానీ నందికొండ మున్సిపాలిటీగా అవతరించింది. 2018 ఆగస్టు 2న మున్సిపాలిటీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. గ్రామ పంచాయతీ కూడా కానీ నందికొండ ను మున్సిపాలిటీగా మార్చడం అప్పట్లో రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత సంచరించుకుంది. కమిషనర్ మున్సిపల్ అండ్ అడ్మినిస్ట్రేషన్, సిడిఎంఏ ప్రత్యేక నిధులతోనే మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని అధికారులు నిర్ణయించారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్‌డీఎఫ్ నేటికీ దాదాపు 25 కోట్ల పైనే వచ్చాయని ఆ నిధులన్నీ చైర్ పర్సన్ అనూషరెడ్డి వారి మామ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డిలతో కలిసి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, వచ్చిన నిధులను సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని, స్థానిక ఎమ్మెల్యే విషయంపై పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నాడని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. ప్రస్తుత చైర్పర్సన్, వైస్ చైర్మన్ లు అధికార పార్టీకి చెందిన వారు అయినప్పటికీ గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ఎక్కడ ప్రజలకు అవసరమయ్యే ఏ ఒక్క అభివృద్ధి పనిని చేపట్టలేదనే ఆరోపణలతోనే కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని అదనపు కలెక్టర్‌ను కలిశారు.

త్వరగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి...

అవిశ్వాస తీర్మానాన్ని త్వరగా ప్రవేశపెట్టాలని కౌన్సిలర్లు అదరపు కలెక్టర్‌ను కోరారు. గతంలో ఏ ప్రభుత్వం నాగార్జునసాగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాగార్జునసాగర్‌ను నందికొండ మున్సిపాలిటీగా మారుస్తూ అభివృద్ధి కోసం నిధులు కేటాయించారన్నారు. నిధులు కేటాయించినప్పటికీ ఆ నిధులను దుర్వినియోగం చేసి నందికొండను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని కౌన్సిలర్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులను వాడుకొని అభివృద్ధి చేసే విధంగా తామంతా పనిచేస్తామని జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నందికొండ ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొంటున్నారు. నూతన మున్సిపల్ చైర్మెన్ ఎన్నికలో తమ పూర్తి మద్దతు ఉంటుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు తెలిపారు.

నెక్స్ ఎవరు...?

నందికొండ మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం పెడితే నెక్స్ మున్సిపల్ చైర్మెన్ ఎవరు అవుతారు అనేది ప్రశ్న గా మారింది. ఏడుగురు బీఆర్ఎస్, ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్‌లు ఉన్నారు. మున్సిపాలిటీలో మెజార్టీ బీఆర్ఎస్ పార్టీకి ఉన్నందున బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, 11వ వార్డ్ కౌన్సిలర్ నంద్యాల శ్వేతారెడ్డిని ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. కౌన్సిలర్లు వైస్ చైర్మెన్ పై కూడా అవిశ్వాసాన్ని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ లు ఇద్దరే ఉన్నందున వైస్ చైర్మన్ పదవి కూడా వారికి వచ్చే అవకాశం లేదు. మెజార్టీ సరిపోని కారణంగా వైస్ ఛైర్మెన్ పదవి కూడా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే దక్కే అవకాశం ఉంది. అయితే అభ్యర్థి ఎవరు అనేది మాత్రం తేలవలసి ఉంది.


నిబంధనల ప్రకారమే ముందుకు...

నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తామని, నందికొండ అవిశ్వాస తీర్మానంపై జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా కౌన్సిలర్లకు తెలిపారు.

డాక్టర్లపై భౌతిక దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలి

- ఎస్పీని కలిసిన ఐఎంఏ

నవతెలంగాణ-నల్లగొండ



అనివార్య సమస్యలు వచ్చినప్పుడు డాక్టర్ల, హాస్పిటల్స్‌పై భౌతిక దాడులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్లు జిల్లా ఎస్పీ అపూర్వారావుని కోరారు. నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న అపూర్వరావును బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇదివరకు ఏ విధంగా పోలీస్ వారికి డాక్టర్లు సేవలు అందించారో అదే విధంగా సేవలు అందించాలన్నారు. పోలీస్ శాఖలో ఉన్న స్త్రీలకు వైద్య పరీక్షలు డాక్టర్లకు అనుకూలమైన తేదీలల్లో నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ డాక్టర్లు మాట్లాడుతూ తరచుగా కొన్ని అనివార్య సమస్యలు వచ్చినప్పుడు డాక్టర్ల, హాస్పిటల్స్‌పై భౌతిక దాడులు జరుగకుండా చర్యలు తీసుకొని, శవాలను ఎక్కువ సేపు హాస్పిటల్‌లో ఉంచి గొడవలు పెరుగ కుండా చూడాలని ఎస్పీ కోరారు. నేషనల్ మెడికల్ కమీషన్ అదేశానుసారం అర్హతలేని వారు డాక్టర్లుగా చలామణి అవుతూ ప్రజల ఆరోగ్యం దెబ్బ తీయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌ను ఆదేశించటంతో ఈ సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖతో పాటు పోలీస్ సహకారం అందించాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో డాక్టర్లు పుల్లారావు, జయప్రకాశ్ రెడ్డి, అనితా రాణి, గౌరిశ్రీ, రాజేశ్వరి, శోభారాణి పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజేకు నాకు సంబంధంలేదు

నవతెలంగాణ-నల్లగొండ

టీయూడబ్ల్యూజేకు నాకు సంబంధం లేదని. టీడబ్ల్యూజేఎఫ్ నల్లగొండ డివిజన్ అధ్యక్షునిగా కొనసాగుతున్నానని నవతెలంగాణ రిపోర్టర్ జాజాల కృష్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సంప్రదించకుండా టీయూడబ్ల్యూజే నల్లగొండ డివిజన్ కమిటీలో ఉపాధ్యక్షులుగా పేరు పెట్టుకున్నారని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్‌లోనే కొనసాగుతానని తెలిపారు. ఉపాధ్యక్షులుగా పేరు పెట్టినందుకు ఖండిస్తున్నానని పేర్కొన్నారు.

న్యూ వెంచర్‌ను ప్రారంభించిన శ్రీకాంత్

నవతెలంగాణ-పెద్దవూర

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగార్జున సాగర్ డ్యామ్ పర్యాటకులకు కనువిందు చేస్తుంది. హైదరాబాద్ సాగర్ జాతీయ రహదారిపై పెద్దవూర మండల కేంద్రంలోని రైతు వేదిక పక్కన ఉన్న నాగార్జున కాలనీ వేంచర్‌ను చైర్మెన్ లింగం శ్రీకాంత్, మండల యూత్ నాయకులు మెండే సైదులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో నాగార్జుననగర్ న్యూ వెంచర్‌ను అన్ని హంగులతో సౌకర్యాలు కస్టమర్లకు కల్పించేలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్రె రాములు, నడ్డి శంకర్, నరసింహ్మ రమేష్, శ్రీనివాస్, విక్రమ్, సాయి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సగటు జీవిని నిరాశ పరిచిన బడ్జెట్

నవతెలంగాణ-నకిరేకల్

ప్రస్తుత బడ్జెట్ కార్పొరేట్ సంస్థలను సంతృప్తి పరిచేదిగా, మధ్యతరగతి ప్రజలకు అసంతృప్తి కలిగే విధంగా ఉందని టీఎస్ యూటీఎఫ్ నకిరేకల్ మండల అధ్యక్షులు టీ. నరసింహమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోవిడ్‌లో ఇబ్బందులు ఎదుర్కొన్న విద్యా, వైద్యరంగానికి ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. దేశంలో ప్రతి నలుగురిలో ముగ్గురు ద్రవ్యోల్బణంపైనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మరోవైపు అధిక ధరలతో సామాన్యులు అతలాకుతలమవుతున్నారన్నారు. కొత్త పన్ను విధానంలో గతంలో రూ.5 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ ఇచ్చేవారు. కానీ, ఈసారి ఆ రిబేట్ పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని రూ.7లక్షలకు పెంచడం కొంత ఊరటే అయినా పాత పన్ను విధానంలో ఎటువంటి మార్పు లేదని మెలిక పెట్టారని చెప్పారు. చిరు ఉద్యోగులకు పెరుగుతున్న ఖర్చులకు సరిపడా మాత్రమే జీతాలు పెరిగినా ఆ మేరకు పన్ను పోటు కూడా పెరుగుతూ వస్తోందన్నారు.

పేదలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీందర్‌నాయక్

మిర్యాలగూడ : సంపన్నులకు దోచుపెట్టి పేదలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్ ఉంది. సామాన్యులు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరగలేదు. సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. వ్యవసాయం విద్యా వైద్య రంగాలకు నిధులు కేటాయింపులు వివక్ష చూపారు. అంకెల గరిడి తప్ప కేంద్ర బడ్జెట్‌లో పస లేదు. తెలంగాణకు అన్యాయం చేశారు. నిధుల కేటాయింపులో వివక్ష చూపారు. డిజిటల్ ఇండియా పేరిట ప్రజల సంపదలో కార్పొరేట్ వారికి దోచుపెడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ఇబ్బందులు పడుతున్నారు ధరలు తగ్గింపు పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సబ్సిడీలలో కోతలు పెట్టడం ప్రజలపై భారం మోపడమే.

వలస కార్మికుల పిల్లలకు వివిధ వస్తువులు పంపిణీ

తిరుమలగిరి:మండలం వెలిశాల గ్రామపరిధిలోని మర్రికుంటతండా ఆవాస ప్రాంతంలో గుజరాత్, ఒరిస్సా, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి బొగ్గు బట్టీ పనుల్లో, ఇటుక బట్టీ పనుల్లో వున్న చిన్న పిల్లలకి బట్టలు, పలకలు, బ్రెష్‌లు అద్దం, దువ్వెన పిల్లలకు కావలసిన 10 రకాల వస్తువులను విద్యార్థులకు పిల్లల పరిస్థితులను వివరించ గానే వెంటనే స్పందించిన హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మీ సుధాకర్,దళిత ఉమెన్ కలెక్టివ్ సంస్థ ఫౌండర్ శాతవాహన విశ్వ విద్యా లయంలో ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డాక్టర్ సూరేపల్లి సుజాత పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మమిడాల గ్రామ సర్పంచ్ కరుణాకర్, పోరెల్ల విప్లవ కుమార్, టీ యస్ యూ నాయకుడు కొండేటి మురళి,గణేష్ ముదిరాజ్, సాగర్ చంద్ర, కృష్ణ, సుధాకర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల టు దాసారం వెళ్లే రహదారికి మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరడుచర్ల టూ దాసారం వెళ్లే రహదారి గుంతలమయంగా మారిందని, వెంటనే సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి సిరికొండ శ్రీను డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని కల్లూరు గ్రామంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.నేరేడుచర్ల నుండి ప్రతినిత్యం పెంచికల్‌దిన్న, కల్లూరు, ముకుందాపురం, దాసారం, వివిధ గ్రామాల నుండి ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, వ్యాపారస్తులు నిత్యం మండలకేంద్రానికి వచ్చి వెళ్తుంటారన్నారు.గుంతలమయమైన ఈ రోడ్డు వలన వాహనాలు ప్రమాదానికి గురై అవకాశం ఎక్కువగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిడి నాగసైదులు, ఉప్పెల్లి వెంకటేశ్వర్లు,అల్వాల శ్రీధర్, బుడిగ ధనుంజయ, మచ్చసోమయ్య, పర్సనబోయినసైదులు, బొప్పనరాణెమ్మ, పాలకూరి రాములమ్మ పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టర్‌గా వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నూతన కలెక్టర్‌గా ఎస్.వెంకట్రావ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.కలెక్టర్‌చాంబర్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాటిల్ హేమంత కేశవ్ నుండి కలెక్టర్ బాధ్యతలను స్వీకరించారు.అదనపు కలెక్టర్ యస్.మోహన్‌రావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు అయనకు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, మోహన్‌రావులతో కలిసి మాట్లాడారు.పభుత్వ ప్రాధాన్యతకు అనుగుణంగా జిల్లాలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు జరగాలన్నారు.ఆదిశగా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.జిల్లాలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమానికి వైద్యాధికారులు, జిల్లా అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ముఖ్యంగా సోమవారం ప్రజావాణి, మంగళవారం ధరణి, భూసమస్యలు, బుధవారం ఆకస్మిక తనిఖీలు, పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు సమావేశాలు, మండల అధికారులతో సమావేశాలు, గురువారం అభివృద్ధి, సంక్షేమ పథకాల పరిశీలన,ల్యాండ్ ఎక్విజేషన్‌పై సమావేశం, శుక్రవారం వాటరింగ్ డే, ఉపాధి హామీ పనులు పరిశీలన,శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహణ ఉంటుందన్నారు.ప్రతినెలలో రెండు రోజులు అర్బన్ డే ఉంటుందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పక పాల్గొనాలన్నారు.అలాగే ప్రజావాణి ఆన్‌లైన్- ఆఫ్ లైన్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే వెబేక్స్ ద్వారా అధికారులతో రివ్యూలు నిర్వహిస్తానన్నారు.అధికారులు తమ సెల్ ద్వారా ఎక్కడనుంచైనా పాల్గొనొచ్చని సూచించారు.గురువారం సాయంత్రం 5 గంటలకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాజేంద్రకుమార్, కిషోర్‌కుమార్, వెంకరెడ్డి,జెడ్పీ సీఈఓ సురేష్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, ఏడీఏ రామారావునాయక్,డీపీఓ యాదయ్య, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ ప్రభుత్వం మహర్దశ తెచ్చిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం పట్టణంలోని 9వ వార్డు సాలార్జంగ్‌పేటలో మన బస్తీ-మనబడి పథకం కింద ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన మౌలిక సదుపాయాలను, అదనపుతరగతి గదులను ప్రారంభించి ఆయన మాట్లాడారు.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతలక్ష్యాలకు చేరుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక కౌన్సిలర్ షేక్ మదార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రచ్చ మురళి ,ఎస్ఎంసీ చైర్మెన్, స్థానిక నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత రాధారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్, ఎంఈఓ సలీం షరీఫ్, కో ఆప్షన్ సభ్యులు సాదిక్, కౌన్సిలర్లు కోటమధుసూదన్, కల్లూరి పద్మజ, మేధార లలిత, ఎస్ఎంసీ చైర్మెన్ సబీనాభేగం పాల్గొన్నారు.



నృసింహున్ని దర్శించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీలక్ష్మీనర్సింహస్వామిని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక కుటుంబసమేతంగా బుధవారం దర్శించుకున్నారు.ఈసందర్భంగా దేవస్థానంవారు అలయ మర్యాదలతో స్వాగతంపలికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనాలు చేశారు.అనంతరం స్వామి వారి నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. వీరివెంట ఎంపీపీ మూడావత్ పార్వతి, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్, సర్పంచ్ దాసరి విజయలక్ష్మీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



వివిధ శాఖల పనితీరుపై కేంద్ర బృందం తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ప్రభుత్వం అందజేసిన నిధులతో చేసిన పనులపై కేంద్ర పరిశీలనబృందం బుధవారం మండలపరిధిలోని ముక్కుడుదేవులపల్లి గ్రామంలో తనిఖీ నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ, ఇందిరక్రాంతి పథం, పంచాయతీరాజ్ శాఖల ద్వారా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్రబృందం పరిశీలించింది. శ్మశానవాటికలు, డంపింగ్‌యార్డు, ఉపాధిహామీ, స్వయం సహాయకసంఘాల పనితీరును, పెన్షన్లను, సడక్ యోజన పథకం పనులను, ఆవాస్ యోజనపథకం పనులను, వాటర్‌షెడ్ పనులను పరిశీలించారు.స్వయం సహాయక సంఘం సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పెన్షన్ లబ్దిదారులతో మాట్లాడారు.పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ బృందం సురంజన్‌రెడ్డి, శాంతికుమార్, అడిషనల్ డీఆర్డీఓ సంజీవరావు, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎంపీఓ సంజీవ, ఎంఈఓ ధారాసింగ్, పీఆర్ ఏఈ బాబురావు, ఏపీఓ ఈశ్వర్, ఏపీఎం మంజుల, సర్పంచ్ ఇరుగు మనీషమధు,టెక్నికల్‌అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



తనిఖీ ల పై విమర్శలు: గ్రామాల్లో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులను తనిఖీ కోసం వచ్చిన అధికారులు నామమాత్రం పరిశీలన చేశారని, కనీసం సమస్యను తెలుసుకోకుండా జరిగిన పనులు మాత్రమే సేకరించారని, అక్రమాలపై వివరాలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు.ఉపాధి, పంచాయతీ రాజ్, ఐకేపీ పథకాలలో జరిగిన లోపాలను పరిశీలించలేదని ఆరోపించారు.

పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్

నవతెలంగాణ-సూర్యాపేట

దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవనంలో జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతర దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి (పెద్దగట్టు) రాష్ట్ర పండుగ గుర్తించాలని, భువనగిరిజిల్లా యాదగిరిగుట్టలో లక్ష్మీనర్సింహస్వామి గుట్టని ఏ విధంగా అయితే అభివృద్ధి చేశారో అదే పద్ధతిలో గొల్లగట్టు జాతరను అభివృద్ధి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.5కోట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దురాజ్‌పల్లి గుట్ట పక్కన ఉన్న భూములు ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు.జాతర హంగు, ఆర్భాటంతో నిధులను ఒడిపిస్తున్నారే తప్ప సరైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని విమర్శించారు.రూ.5 కోట్లతో దేవాలయం భూమి కొనుగోలు చేసి చుట్టూ ఫెన్సింగ్ తిప్పి అక్కడికి వచ్చే ప్రజలకు వసతులు కల్పించాలన్నారు.మంచినీళ్లు, ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రభుత్వమే భరించాలని కోరారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడెం లింగయ్య, వీరబోయిన రవి, జిల్లా సహాయ కారదర్శి కంచుకోట్ల శ్రీను, ఉప్పల రమేష్,గుండాల లింగయ్యయాదవ్, జిల్లా కమిటీ సభ్యులు మట్టపల్లి అన్నమయ్య, సైదులు, పిల్లి వీరమల్లయ్య, బొల్లం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అవిలయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

మద్దిరాల: సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తాళ్లపల్లి అవిలయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం మండలపరిధిలోని గోరంట్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన సీనియర్ నాయకులు తాళ్ల పెల్లి అవిలయ్య సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. గోరంట్ల గ్రామంలో సీపీఐ(ఎం) బలోపేతానికి తాళ్లపల్లి అవిలయ్య చేసిన కృషి మరువలేనిదన్నారు. గ్రామంలో అనేక ఆటుపోట్లు వచ్చినప్పటికీ కడవరకు పార్టీలో కొనసాగుతూ పార్టీ ఇచ్చిన అన్ని పిలుపులలో చురుకైన పాత్ర నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు.ఆయన ఆశయసాధనకు యువత కంకణబద్దులు కావాలని కోరారు.గ్రామంలో అనేక కూలి ,భూమి పోరాటాలు నిర్వహించారన్నారు.అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి దీకొండ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు అంజపెల్లి లక్ష్మయ్య సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లెపెల్లి భాస్కర్, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు కంపాటి శ్రీను, మాజీ ఎంపీటీసీ కవిత,మండల కమిటీ సభ్యులు పోలోజు సైదులు, రైతు సంఘం మండల నాయకులు పులుసు లింగయ్య, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆశలు, గజ్జల సత్తయ్య, కన్నెవీరయ్య,బద్దం మల్లారెడ్డి, దూదిగాని వెంకన్న, మెరుగుదేవయ్య, వార్డు సభ్యులు గంధసిరిఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



పెద్దగట్టు జాతరకు సర్వం సిద్ధం

- ఏర్పాట్లను పర్యవేక్షించిన విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగవద్దని ఆదేశం
- గట్టు పరిసర ప్రాంతాల్లో తిరిగి పనులపర్యవేక్షణ
- సౌకర్యాలపై భక్తులను ఆరా తీసిన మంత్రి

నవతెలంగాణ-చివ్వెంల

దేశంలోనే రెండో అతిపెద్ద జాతర గా పేరొందిన దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బుధవారం ఆయన పెద్దగట్టు జాతర ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.ఈనెల 5వ నుండి 9వ తేదీ వరకు జరిగే జాతర ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు.రూ.6.50 కోట్ల నిధులను జాతర ఏర్పాట్ల కోసం కేటాయించామని తెలిపిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు, స్నానాలు ఆచరించే కోనేరు, మంచినీటి టాంక్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఆసియాలోనే అతిపెద్దజాతరగా పేరొందిన దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర కు 10 నుండి 15 లక్షల మంది భక్తులు వస్తారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ప్రభుత్వపరంగా సుమారు కోట్ల రూపాయల నిధులు కేటాయించామని పారిశుధ్యనిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం వంటి వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారుల ను కోరారు.కేసారం గ్రామానికి చెందిన మెంతబోయినయాదవ వంశస్తుల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

జాతర సౌకర్యాలపై భక్తులను ఆరా తీసిన మంత్రి

పెద్దగట్టు జాతర ఏర్పాట్లను మంత్రి జగదీశ్‌రెడ్డి పరిశీలిస్తున్న క్రమంలో యాదవ కుటుంబాలకు చెందిన భక్తులు మంత్రి తారసపడ్డారు.ఈ క్రమంలో ఏర్పాట్లు ఎలా వున్నాయని మంత్రి వారిని అడుగగా,గతంతో పోలిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక జాతర.. జాతరకు ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లు చాలా బాగున్నాయని తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా జాతరను పట్టించుకోలేదని, నిధుల లేమితో అరకొర ఏర్పాట్ల మధ్యే ఇబ్బందికరంగా జాతరకు వచ్చేవాళ్లమని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక, జగదీశ్‌రెడ్డి సూర్యాపేటకు వచ్చినాక కోట్ల రూపాయల నిధులిచ్చి చేస్తున్న ఏర్పాట్లు చాలా బాగున్నాయన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రతియాదవ కుటుంబం రుణపడి ఉంటుందన్నారు.మంత్రితో పాటు పెద్దగట్టు చైర్మెన్ కోడి సైదులుయాదవ్, కలెక్టర్ హేమంత్‌పాటిల్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టకిశోర్, కౌన్సిలర్లు లక్ష్మీ మకట్‌లాల్, భాషామియా, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాదిభిక్షం, జెడ్పీటీసీలు సంజీవనాయక్, జీడిభిక్షం, అంజయ్య, చివ్వెంల వైస్‌ఎంపీపీ జీవన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉప్పలఆనంద్, కాచం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయా పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోపభూయిష్టంగా ఉంది.ఇది ఆచరణ సాధ్యం కాని బడ్జెట్.రాష్ట్రాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యం.ఎనిమిదేండ్లలో రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ అయినా మంజూరు చేయలేదు. నర్సింగ్ కాలేజీలలో కూడా తెలంగాణ రాష్ట్రానికి అన్యాయమే.రాష్ట్రంలోని కొత్త జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా దాని ఊసే లేదు.రైతు వ్యతిరేక ప్రభుత్వం.రైతుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల కేంద్రం అనుసరిస్తున్న విధానాలు ప్రోత్సాహకరంగాలేవు.

అంకెల గారడీ బడ్జెట్

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచెయ్యి చూపింది.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు, దేశ రైతాంగానికి, సామాన్యులకు, పేదలకు, వృత్తి కులాలకు, ఉద్యోగులకు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురిచేసిందది.బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రంలో తొమ్మిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన భారతీయ జనతా పార్టీ మెడలు వంచుతామన్న కేసీఆర్ ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీలతో రాష్ట్రానికి నష్టం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదు.సూర్యాపేట-కోదాడ గుండా హైదరాబాదు నుంచి విజయవాడకు హైస్పీడు రైలుగాని, బుల్లెట్ రైలు గాని వేయాలని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పలుమార్లు విజ్ఞప్తి చేసినా బడ్జెట్‌లో ఆ ఊసే లేకపోవడం దారుణం.

నిరాశ బడ్జెట్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు



ఆర్భాటంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో గ్రామీణ ఉపాధిహామీ, ఆహార సబ్సిడీ.రైతులకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీలపై భారీఎత్తున కోత విధించడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టింది.గ్రామీణ ఉపాధి హామీకి గత బడ్జెట్‌లో 89 వేల కోట్ల రూపాయలను కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించింది.40శాతానికి పైగా నిధులను తగ్గించడం అంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిని కల్పించే బాధ్యత నుంచి తప్పుకోవాలని చూడడంలో భాగమే.దేశంలో 15 కోట్ల కుటుంబాలను ఉపాధికి దూరం చేయడమే అవుతుంది. మన రాష్ట్రంలో 55 లక్షల జాబ్ కార్డులు కలిగిన కుటుంబాల పనిమీద తీవ్ర ప్రభావం పడుతుంది. గ్రామీణ ప్రాంత పేదలకు ఆహార భద్రతను కల్పించడం కోసం గతేడాది 2, 87, 194 కోట్లను బడ్జెట్‌లో కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో 1, 97,350 కోట్లకు తగ్గించిందని సబ్సిడీ బియ్యం, గోధుమలు, పిండి, పామాయిల్ వంటివి అందించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నట్టుగా కనిపిస్తుంది.విద్యా ,వైద్య రంగాల పైన గతం కంటే నామాత్రంగా 2000 కోట్లను అదనంగా కేటాయించి చేతులు దులుపుకోవడం దుర్మార్గమైన ఆలోచన.

ఆశ,నిరాశల కేంద్రం బడ్జెట్

పెద్దిరెడ్డి గణేశ్-సుధా బ్యాంక్ యండి, సూర్యాపేట



కోవిడ్ అనంతరం ప్రపంచయావత్తు ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో నిర్మలాసీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ఆశ నిరాశ సమతూకంగా ఉంది.బడ్జెట్‌లో చాలా అంశాలు ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నట్టుగా కనపడుతుంది.దేశం పారిశ్రామిక ఉత్పాదక వృద్ధిరేట్లు పెంచే చర్యలు చాలానే ఉన్నాయి.కానీ మధ్యతరగతి,దిగువ మధ్యతరగతి ప్రజలకు ప్రత్యక్షంగా ఎటువంటి ప్రయోజనం కల్పించలేదు. కింది వర్గాల కొనుగోలు శక్తి పెంపొందించే తక్షణచర్యలు ఏమి లేవు. దేశం యావత్తు సేవారంగాల్లో ఉపాధి కోల్పోతున్న తరుణంలో యువతకు ఊరట కలిగించే అంశాలు మృగ్యం.పేదవారు ఉపయోగించే ట్రాన్స్‌పోర్టుల మీద కానీ పెట్రోల్, డీజిల్ మీద కానీ ఎటువంటి రాయితీలు లభించలేదు.నెలకు లక్షా 25 వేల కోట్ల రూపాయల జీఎస్టీ వసూలవుతున్నా కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటా అదనంగా ఏమీ పెంచలేదు.ఇన్‌కమ్ టాక్స్ పరిమితిని ఏడు లక్షలకు పెంచడం,టాక్స్ స్లాబ్ తగ్గించడం వేతన జీవులకు, చిరు వ్యాపారస్తులకు ఎంతో ఊరట కలిగించే అంశం.



ఆర్డీఆర్‌ను పరామర్శించిన సర్పంచులు, నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని ఎర్రపహాడ్,పెదనెమిల సర్పంచులు మరాటి రామస్వామి, గుర్రం సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ నాయకులు మోకాలు ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని హైదరాబాదులోని నివాసగృహంలో బుధ వారం పరామర్శించారు.అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎర్రపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గుండగాని ఉపేంద్రవెంకన్న, బొబ్బిలి వెంకన్న, ముత్యం జనార్దన్,లింగాల చింటూ తదితరులు పాల్గొన్నారు.



ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సాయిమాత రైస్ మిల్లు ముందు 200 మంది కార్మికులతో ధర్నా చేశారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి కార్మిక సంఘాల గౌరవ అధక్షుడు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైస్ మిల్లులను అకారణంగా మూత వేయడం వల్ల ఆ మిల్లును నమ్ముకొని ఏండ్ల తరబడిగా పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబాలు వీధిన పడుతున్నారన్నారు.వెంటనే రైస్‌మిల్లు తెరవాలని, కార్మికులకు గత ఆరునెలల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్‌కేవీ, టీఎన్టీయూసీ కార్మిక సంఘాల నాయకులు పచ్చిపాల పచ్చిపాల ఉపేందర్, శీతల రోషపతి, కాకి అజయ్‌కుమార్, సలిగంటి జానయ్యలు మాట్లాడుతూ మూతబడిన రైస్‌మిల్లు వెంటనే తెరవాలని, లేనట్లయితే కార్మికులంతా కూడా ఐక్యంగా ఉండే రైస్ మిల్లులు తెరిచేంతవరకు పోరాటం చేయాలన్నారు యజమాన్యం మధ్య ఉన్న విభేదాలతో కార్మికులు నష్టపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు సరికంటి జానయ్య చింత కాయల మల్లయ్య మన్నెం పెద నాగేశ్వరరావు వీరయ్య చలువాది జానయ్య ఏ కోటేశ్వరరావు పటేల్ రాజు ముఖేష్ శ్రీను కనకయ్యలు పాల్గొన్నారు.

విద్యారంగంపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనమే మనఊరు-మన బడి

- ప్రభుత్వ స్కూళ్ల విద్యాప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట
- వెయ్యి గురుకుల పాఠశాల ఉన్న ఏకైక రాష్టం తెలంగాణ
- ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా రూ.117 కోట్లు కేటాయింపు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

విద్యారంగంపై సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనమే మనఊరు-మన బడి పథకం అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మన ఊరు-మన బడి పథకంలో భాగంగా బుధవారం నూతనంగా ఆధునీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు.ఒక్కతరం చదివితే ఇక ఆ సమాజానికి తిరుగులేదని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచేందుకే మనఊరు, మన బడి పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. పిల్లలుచదువు కోవడానికి,ఉపాధ్యాయులు బోధించడానికి సకల వసతులు ఉండాలని, పాఠశాల అవరణలో ఆహ్లాదకరంగా ఉంటేనే చదువులు సరైన పద్ధతిలో కొనసాగుతాయనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ 7,289 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా మన ఊరు - మన బడి పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సూర్యాపేట జిల్లావ్యాప్తంగా రూ.117 కోట్లు కేటాయించారని తెలిపారు.దేశంలో ప్రభుత్వ విద్య, వైద్యానికి ప్రజల నుండి ఆదరణ లభిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు.బడుగు, బలహీన వర్గాల కోసం వెయ్యి గురుకులాలు ఉన్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనన్నారు.వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య వైద్యం, పరిశ్రమలు, వాణిజ్య రంగాల్లో వేలుపెట్టి చూపే పరిస్థితే లేదన్నారు.ప్రజల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా, అభివృద్ధే మా కులం, సంక్షేమమే మా మతం, జనహితమే మా అభిమతం అనే దిశగా ముందుకుపోతున్నామని తెలిపారు.



పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం, శంకుస్థాపన

చివ్వెంల మండలకేంద్రంలో మన ఊరు- మన బడితో పాటు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన పశు వుల దవాఖానను మంత్రి ప్రారంభించడంతో పాటు నూతన గ్రామ పంచాయితీ భవనానికి,సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు.అభివృద్ధి పండుగ జరుగుతున్న క్రమంలో గ్రామానికి వచ్చిన మంత్రికి గ్రామ ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్,జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్, డీపీవో యాదయ్య, డీఈఓ అశోక్ కుమార్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎంపీపీ కుమారి బాబునాయక్, జెడ్పీటీసీ సంజీవనాయక్, వైస్‌ఎంపీపీ జీవన్‌రెడ్డి, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మీ ఎంఈఓ గోపాల్‌రావు, సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మిర్యాల గోవిందరెడ్డి, ఉపసర్పంచ్ ఎర్రుల కళ్యాణి నగేష్, సింగిల్ విండో చైర్మెన్ సుదీర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వీ,రౌతు నర్సింహ రావు, రాష్ట్ర నాయకులు ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ మాజీ డైరెక్టర్ ఊట్కూరి సైదులు, భూక్యా నాగునాయక్,రత్నావత్ నాగరాజు, పుట్ట గురువేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, జెజె ఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-నూతనకల్



ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయడం హర్షనీయమని తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.జర్నలిస్ట్ నేతగా ఉంటూ ఎమ్మెల్యేగా ఎన్నికైన క్రాంతికిరణ్ జర్నలిస్టు సమస్యలను గుర్తించి వారికి ఇండ్లస్థలాలు మంజూరు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జర్నలిస్టుల కు అందాల్సిన సంక్షేమం కోసం మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణతో కలిసి క్రాంతికిరణ్ కృషి చేస్తున్నారన్నారు.అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జర్నలిస్టులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరు కోసం రంగం సిద్ధం చేస్తుందన్నారు. వారికి ఇండ్లస్థలాల మంజూరు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు.అన్ని నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలు సహకారం అందించి ఇండ్ల స్థలాలివ్వాలని కోరారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మిగతా నియోజక వర్గాలకు ఆదర్శంగా నిలిచినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-అడ్డగుడూరు

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ బుధవారం మండల కేంద్రంలోని ఆ సంఘంఐ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 5వ తేదీ నుండి రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న 4వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిధులు కేటాయించకపోవతే ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెరుమాండ్ల నిఖిల్,ఉపాధ్యక్షు బోడ బన్నీనిఖిల్,సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

కమలమ్మకు ఘన నివాళి

నవ తెలంగాణ -ఆలేరు టౌన్



మండల కేంద్రంలోని సిల్క్ నగర్ చెందిన చింతకింది కమలమ్మ ప్రథమ వర్ధంతి సందర్బంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య బుధవారం హాజరై కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కమలమ్మ కుమారుడు చింతకింది వెంకటేష్ కి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఏ. ఎజాజ్ , కలకుంట్ల లోకేష్, పర్రే రమేష్, ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల కోసం దేవుడిని వాడుకోం

- భక్తి భావనతోనే యాదాద్రి ఆలయ నిర్మాణం
- నూతన బస్టాండ్ ప్రారంభంలో మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట





కొంతమంది చేసినట్టు రాజకీయాల కోసం తాము దేవుని వాడుకోబోమని భక్తి భావనతోనే యాదాద్రి ఆలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చరిత్రలో నిలబడే విధంగా అద్భుతంగా నిర్మాణం చేశారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.బుధవారం యాదగిరిగుట్ట ఆలయ నగరి లో నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను ఆయన ప్రారంభించారు ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ ఏడు కోట్ల ఖర్చుతో ఐదు ఎకరాలలో బస్టాండ్ నిర్మాణం అన్ని సౌకర్యాలతో జరిగిందన్నారు. అన్ని ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల కోసం బస్టాండ్‌ను నిర్మించామని తెలిపారు. కొండపైకి కూడా వెళ్లే భక్తులు ఇక్కడి నుండే ప్రయాణం చేయవచ్చు అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నిర్మాణంగా యాదాద్రిని పునర్నిర్మించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణలో కూడా అన్ని పనులను ముఖ్యమంత్రి త్వరతగతిన పూర్తి చేశాడన్నారు. కాళేశ్వరంను లక్ష కోట్లతో మూడేండ్లల్లో నిర్మాణం చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. దేశం ప్రస్తుతం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. తెలంగాణ మోడల్ తమకు కావాలంటూ వివిధ రాష్ట్రాల నుండి డిమాండ్లు కూడా వస్తున్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వం వారికి కూడా కావాలనే ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారన్నారు. యాదాద్రి దేవస్థానానికి ప్రస్తుతం రోజుకు 20,000 మంది వస్తున్నారని రాబోయే రోజుల్లో లక్ష మంది దర్శనం చేసుకుంటున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్దన్ ,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలసత్పతి ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ ,రీజినల్ మేనేజర్ శ్రీదేవి ,డిపో మేనేజర్ బి శ్రీనివాస్ ,అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి బడ్జెట్‌లో కోతలు విధించడం దుర్మార్గం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి-. మాటూరి బాలరాజు గౌడ్

నవతెలంగాణ - భువనగిరి

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఆచరణలో వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కోతల విధించడం దుర్మార్గమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ అన్నారు. బుధవారం బడ్జెట్‌పై నవతెలంగాణతో మాట్లాడారు. 2023-24లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి రూ.1,15,531.79 కోట్లు కేటాయించిందన్నారు. ఇందులో వ్యవసాయానికి రూ.71,378 కోట్లు మాత్రమే కేటాయించి మిగిలిన నిధులు పథకాలకు కేటాయించిందన్నారు. 2022-23 సంవత్సరం రూ.1,24,000 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఇందులో రైతులకు వడ్డీమాఫీ (19,550 కోట్లు), కిసాన్ సమ్మాన్ (68,000 కోట్లు), ఫసల్‌బీమా (15,500 కోట్లు), మార్కెట్ జోక్యం (500 కోట్లు) కింద కేటాయింపులు చేశారని తెలిపారు. అంతకు ముందు ఏఐబిపి కింద అన్ని అనుమతులు పొందిన సాగునీటి వనరులకు కేంద్రం నుండి అన్ని రాష్ట్రాలకు రూ.4,000 కోట్లు ఇస్తుండగా గతేడాది నుండి దానిని తగ్గించి వేశారని తెలిపారు. పరిశోధనలకు గతంలో రూ.8,513 కోట్లు ఇవ్వగా దానిని రూ.9,000 కోట్లకు పెంచినప్పటికీ పరిశోధనలకు మాత్రం రూ.8,941 కోట్లు మాత్రమే కేటాయింపు చూపారని , పశు సంవర్ధక శాఖకు గతంలో రూ.4,000 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ.4,687 కోట్లు నామమాత్రంగా పెంచుతూ.. కేటాయించారన్నారు. వ్యవసాయ రంగానికి మొత్తం బడ్జెట్‌లో 3.2 శాతం మాత్రమే కేటాయింపులు చూపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పెద్ద ఎత్తున నష్టం జరుగుతున్నప్పటికీ కేంద్రం బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదన్నారు. దేశంలో 9 కోట్ల ఎకరాల పంటలు ఏటా నష్టపోతుండగా తెలంగాణలో 2022-23లో 12 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వరి, పత్తి, సోయా, పప్పులు, వేరుశనగ లాంటి పంటలు దెబ్బతిన్నాయి, దిగుబడులు తగ్గాయి. గత సంవత్సరం మొత్తం బడ్జెట్ 39,44,908 కోట్లు కాగా, 2023-24కు 45,03,097 కోట్లకు పెంచారు. అయినా వ్యవసాయ బడ్జెట్‌ను తగ్గించారని తెలిపారు. మార్కెట్‌లలో కనీస మద్దతు ధరలు అమలు జరగడం లేదన్నారు. ఏటా రైతులు వేల కోట్లలో నష్టపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు సంస్థలు ప్రయివేటు వ్యాపారులతో కుమ్మక్కై రైతులను దివాళా తీయిస్తున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ బడ్జెట్‌ను పున:పరిశీలించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది. లేని యెడల దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

నాణ్యమైన విద్యను అందిస్తాం



నవతెలంగాణ - భువనగిరి

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నదని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ లతో కలిసి మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో గాంధీనగర్ ప్రాథమికోన్నత పాఠశాల-2 ను ప్రారంభించారు. పాఠశాలలోని డిజిటల్ క్లాసు, రీడింగ్ కార్నర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ప్రజా సంక్షేమం కోసం ఉపయోగపడే ప్రతి ఒక్క కార్యాన్ని సాధిస్తున్నారన్నారు. అందులో భాగమే మన ఊరు మనబడి కార్యక్రమమని అన్నారు. ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగంపై ప్రత్యేక దృష్టితో ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అదనపు తరగతి గదుల నిర్మాణం, ఫర్నిచర్ ఏర్పాటు, డిజిటల్ తరగతులు, లైటింగ్, డైనింగ్ హాల్స్, కాంపౌండ్ వాల్స్, పెయింటింగ్ పనులు, టాయిలెట్ల నిర్మాణం, మేజర్ మైనర్ రిపేర్లు, పరిశుభ్రమైన తాగునీరు, గ్రీన్ బోర్డులు, కిచెన్ షెడ్లు తదితర 12 అంశాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. దీనిలో భాగంగానే జిల్లాలో మొదటి విడుతగా 251 ప్రభుత్వ పాఠశాలలో పనులు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, మన ఊరు మన బడి కార్యక్రమం కింద ఈ పాఠశాలకు అన్ని వసతులు కల్పించామని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. చివరలో పాఠశాల విద్యార్థులు రూబిక్స్ ద్వారా ఐదు సెకండ్ల లోపే గణిత ప్లెస్, మైనస్ రూపొందించడం అందరినీ అబ్బురపరిచింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు అమరేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అమరేందర్ గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, ఎంపీపీ నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, 19వ వార్డు కౌన్సిలర్ వి. లక్ష్మి , 8వ వార్డు కౌన్సిల్ వి.స్వామి, జిల్లా విద్య శాఖ అధికారి కె.నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ రాజేందర్, పంచాయతీరాజ్ శాఖ డీఈ సంపత్ కుమార్, ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వండి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

ఇండ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో ఇల్లు నిర్మించడానికి అనుమతి ఇవ్వాలని లింగోజిగూడెం గ్రామానికి చెందిన ఎర్ర శోభారాణి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఇల్లు లేని పేదలకు గతంలో ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలాలు మంజూరు చేసిందని అన్నారు. కానీ కొంతమంది రాజకీయ నాయకులు కబ్జాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను ఇంటి నిర్మాణం చేసుకుంటుంటే కొంతమంది రాజకీయ నాయకులు అడ్డు తగిలి అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి ఎర్ర ఉషయ్య తదితరులు ఉన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవిధంగా కేసీఆర్ పాలన'

నవతెలంగాణ- ఆలేరురూరల్

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎమ్మెల్యే గొంగిడి సునీత తన సొంత ఇంట్లో నుండి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తున్నట్టు వ్యవహరించడం సరికాదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మండిపడ్డారు. బుధవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలపై దాడి చేయడానికి నిరసిస్తూ గ్రామస్తులతో మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సరైన లబ్ధిదారులకు ఇవ్వలేదని గ్రామస్తులకు అండగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తే ఎమ్మెల్యే గొంగిడి సునీత పోలీసులతో బీఆర్ఎస్ నాయకులతో కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలపై దౌర్జన్యం చేయడం సరికాదన్నారు. అర్హులకు వెంటనే ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, రాఘవపురం ఎంపిటిసి ఆరె ప్రశాంత్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,వార్డు సభ్యులు రాజశేఖర్ ,కరుణ రాజు , తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పథకంకు ఉరేసిన కేంద్ర బడ్జెట్

- వృకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ - భువనగిరి

అర్భాటంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ ఆహార సబ్సిడీ రైతులకు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీల పైన భారీ ఎత్తున కోత విధించడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు.బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీకి గత బడ్జెట్లో 89 వేల కోట్ల రూపాయలను కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 60 వేలకోట్ల రూపాయలను మాత్రమే కేటాయించింది 40శాతం పైగా నిధులను తగ్గించడం అంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిని కల్పించే బాధ్యత నుంచి తప్పుకోవాలని చూడడం దేశంలో 15 కోట్ల కుటుంబాలను ఉపాధికి దూరం చేయడమే అవుతుందన్నారు. రాష్ట్రంలో 55 లక్షల జాబ్ కార్డులు కలిగిన కుటుంబాల పనిమీద తీవ్రమైన ప్రభావం పడనున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేదలకు ఆహార భద్రతను కల్పించడం కోసం గత సంవత్సరం 2, 87, 194 కోట్లను బడ్జెట్లో కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో 1, 97,350 కోట్లకు తగ్గించిందన్నారు. అంటే సబ్సిడీ బియ్యం గోధుమలు ,పిండి ,పామాయిల్ వంటివి అందించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకో చూస్తున్నట్లు కనిపిస్తున్నదని పేర్కొన్నారు. రైతులకు అందించే ఇన్పుట్ సబ్సిడీ రెండు లక్షల 25 వేల కోట్లు గత బడ్జెట్లో కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 1.75 వేల కోట్లకు తగ్గించిందన్నారు. ఒక్క యూరియా పైన నే 15 వేల కోట్లను తగ్గించటం ఆందోళన కలిగిస్తున్నది గిట్టుబాటు ధరల గురించి చట్టం తీసుకొస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం మాట వరసకు కూడా మాట మాట్లాడకపోవడం రైతుల మీద ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు తాకట్టు పెట్టే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని తక్షణమే వీటి పైన పునరాలోచన ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు.

భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం

- బీఎన్ తిమ్మాపూర్ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటాం
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి
- లాటరీ ద్వారా ఇండ్ల స్థలాల పంపిణీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



బీఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం, పట్టణంలో బస్వాపురర్- భువనగిరి దారిలో హుస్నాబాద్ వద్ద ముంపు బాధితుల పునరావాసం కింద లాటరీ ద్వారా ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బీఎన్ తిమ్మాపూర్ గ్రామ ప్రజల త్యాగాలు ఎన్నటికీ మర్చిపోలేనివాని, వారి త్యాగాలతోనే నృసింహ రిజర్వాయర్ ఏర్పాటుతో భువనగిరి, ఆలేరు ప్రాతం సస్యశ్యాలమవుతుందన్నారు. బీఎన్ తిమ్మాపురం గ్రామ నిర్వాసితుల పునరావాసం కింద అందిస్తున్న ఆర్అండ్ఆర్ కాలనీ సర్వే నెం 107 లో విద్యుత్, నీటి వసతుల ఏర్పాట్లు త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. నిర్వాసితులకు గతంలో 655 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.7 లక్షలా 61 వేల చొప్పున మొత్తం 50 కోట్లు ఇచ్చామన్నారు. మిగిలిన 401 మందికి లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతుందన్నారు. 1055 మందికి పునరావాసం కింద హుస్నాబాద్ గ్రామంలోని సర్వే నెం. 107 లో ఒక్కొక్కరికి 200 గజాల చొప్పున ఇండ్ల స్థలాలను లాటరీ విధానం ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో గ్రంథలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొలుపుల అమరేందర్, ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, సర్పంచ్ పిన్నెం లతరాజు, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, ఆర్డీఓ భూపాల్ రెడ్డి, తహసీల్దార్ వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

మందడి నర్సింహారెడ్డికి నివాళులు



నవతెలంగాణ-చౌటుప్పల్

సీపీఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు, చండూరు వైస్ ఎంపీపీ మందడి నర్సింహారెడ్డి బుధవారం గుండెపోటుతో మరణించాడు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నర్సింహారెడ్డి మృతదేహంపై సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి సీపీఐకి తీరని లోటు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నర్సింహారెడ్డి అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. నర్సింహారెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, సీపీఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, దేప రాజు, కొండూరు వెంకటేశ్, బద్దుల సుధాకర్, కుండె శ్రీశైలం, టంగుటూరి రాములు, ఎస్.ఎ.రహమాన్, గుణమోని అయిలయ్య, నర్సింహా, బిక్షపతి, కట్టెల లింగస్వామి, దాసరి యాదయ్య పాల్గొన్నారు.

ఒకేసారి ఆన్‌లైన్ విధానం వద్దు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

నవతెలంగాణ - భువనగిరి



ఇంటర్ వ్యాల్యుయేషన్ లో ఒకే సారి ఆన్ లైన్ విధానం వద్దు, విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు.బుధ వారం ఇంటర్ పరీక్షల మూల్యాకంనం ఆన్‌లైన్ వద్దని భువనగిరి జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారిణి రమణికి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పేపర్లను ఒకేసారి అన్ని పేపర్లను ఆన్ లైన్ ద్వారా వాల్యుయేషన్ చేయాలని బోర్డు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ నాయకులు జ్వాల యువరాజు,గోడుసుల అజయ్, చింతల చింటూ,ఎండి.నేహల్ పాల్గొన్నారు.

దేశ ఖ్యాతిని అప్రతిష్టపాలు చేస్తున్న నరేంద్ర మోడీ

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆరోపించారు. హాథ్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర మండలంలో బుధవారం ప్రారంభించారు. ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీ చేపట్టారు. మండలంలోని జై కేసారం గ్రామంలో అభియాన్ యాత్ర నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రజలకు తెలియజేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర ఉద్దేశాన్ని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎనిమిదేళ్ల పాలనలో అపఖ్యాతిని మూటగట్టుకుందని విమర్శించారు. దేశాన్ని బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ, నాయకులు బోయ దేవేందర్, జీను అంజిరెడ్డి, మునుకుంట్ల రాజు, పన్నాల రాజిరెడ్డి, చంద్రయ్య, శ్రీనివాస్, నారాయణ, నరసింహ, బండమీది వెంకటేష్, శేఖర్, మేకల దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కేతురాజు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



మునుగోడు అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి నిధులు రూ.కోటీ 25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పీఏసీఎస్ నిధులతో నిర్మించిన 500 మీటర్ల పొడవైన గోదాం, ఐకెపి ద్వారా మహిళా సంఘాలకు మంజూరైన వడ్ల పట్టే యంత్రం, హలో వ్యవసాయ పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి రోడ్లే ప్రధానమన్నారు. రోడ్లతోపాటు మురికి కాల్వల నిర్మాణం అవసరమేనన్నారు. త్వరితగతిన రోడ్ల నిర్మాణం పనులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవీ, జడ్పిటిసి వీరమళ్ల భానుమతి, డీఈ బాలచందర్,పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, దోడ యాదిరెడ్డి, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి,ఎంపీటీసీ బచగొని గాలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్యా, ఘోవర్ధన్ రెడ్డి అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరిపురంలో దేవాలయ ప్రతిష్ఠాపన కార్యక్రమం



నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో ఈనెల 3న శ్రీ విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరుపనందేంద్ర సరస్వతీ స్వామి చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ, ధ్వజస్తంభం, నవగ్రహ, కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి తెలిపారు. బుధవారం గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 1 నుండి 3 వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం విఘ్నేశ్వర పూజ, పుణ్యా వచనం, పంచకావ్య ప్రాసన రిత్విక్ భిక్షాధారణ, అంకురార్పణ యాగశాల ప్రవేశన, అగ్నిప్రతిష్టాపన, యాగశాల జలాదివాసము కార్యక్రమాలు జరిగాయన్నారు. 2న చతురాస్తాన అర్చనలు, బలిహరణ, సంస్కృతిక కార్యక్రమాలు 3న దేవతామూర్తుల విగ్ర ప్రతిష్టాపన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కల్యాణం ఊరేగింపు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పంపిణీచేయాలని కోరుతూ బుధవారం సీపీఐ పట్టణకమిటీ ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ ఆలయం నుండి రైల్వే గేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ,మహిళా సమైఖ్య మండల అధ్యక్షురాలు మాటూరి జానమ్మ జంగా సరళ, జాంగిరిబి,నీలమ్మ ,కళ్యాణి , సంధ్య , విజయ, పూలమ్మ, కనకమ్మ ,అండాలు, బొడ్డు ఆంజనేయులు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హెల్త్ క్యాంప్

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్



మండలంలోని పిపల్ పహాడ్ గ్రామంలో దివిస్ పరిశ్రమ యాజమాన్యం విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చీరిక రాణి రంగారెడ్డి మాట్లాడుతూ దివిస్ పరిశ్రమ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు యాదగిరమ్మ,కమల్, డాక్టర్ శశిధర్, దివిస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయి కృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గొలుసుల అంజయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శంకరయ్య ,మాజీ పాల సంఘం చైర్మెన్ దశరథ ,వార్డు సభ్యులు మహేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ మండల మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని ఏపూరు గ్రామంలో బుధవారం పీవైఎల్ మండల మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్గొండ నాగయ్య పాల్గొని మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరుద్యోగులు, యువకులు పోరాటంలో భాగ స్వాములు కావాలన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం హిందూ మతోన్మాదాన్ని కులాల పేరిట, మతాల పేరిట మత విద్వేషాలను రెచ్చ గొడు తుందన్నారు.ఆర్ఎస్ఎస్ విశ్వ హిందూ పరిషత్ లాంటి సంస్థలు మేధావులపై లాయర్లపై, టీచర్లపై, అంబేద్కర్ వాదులపై దాడులు కొనసాగిస్తుందన్నారు. ఈనెల 4న నిర్వహించనున్న మండలమహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి దామర శ్రీను,మండల నాయకులు గుండెబోయినరాజు, రమేషు ,తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం

నవతెలంగాణ-నేరేడుచర్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల,చింతకుట్ల నందు పదోతరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య ప్రారంభించారు. దిర్శించర్ల పాఠశాలకు జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య రూ.5వేలు, ఎస్ఎంసీ చైర్మెన్, సభ్యులు కలిసి రూ.5 వేల చొప్పున వెచ్చించగా, చింతకుట్ల పాఠశాలకు గ్రామీణ వైద్యుడు డా.ఉపేందర్ రూ.10 వేలు అందజేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పరమేశ్వర్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ వరాల కిరణ్మయి, సభ్యులు కుంటిగొర్ల సైదులు, జొన్నలగడ్డ శ్రీనివాస్,కుంటిగొర్ల లింగయ్య, పడిగపాటి సైదిరెడ్డి,లయన్స్ క్లబ్ ప్రధానకార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి,కోశాధికారి జిలకరరామస్వామి,పూర్వాధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి,బొబ్బర్ల పురుషోత్తంరెడ్డి, సభ్యులు లింగబోయిన రామకృష్ణ, చిత్రం విశ్వనాథ్, గంటరంగారెడ్డి పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లాడీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధ వారం స్థానిక 13వ వార్డులోని గాంధీనగర్‌లో కంటివెలుగు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో ఏర్పాటు చేసిన ఒక గొప్ప పథకం కంటి వెలుగు కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమం 18 ఏండ్ల నుండి వయో వృద్ధుల వారికి ఎంతో ఉపయోపడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక జానయ్య యాదవ్, 13వ వార్డు పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, ఉపాధ్యక్షులు బానోతు జానూ నాయక్, ఉప్పునూతల కోటేష్, గుంటూరు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తాళ్లసింగారం గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మాజీ మంత్రి,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీని బుధవారం ఎన్ను కున్నారు. అధ్యక్షుడుగా పల్స లింగయ్య, ,ఉపాధ్యక్షులుగా జటంగి బుచ్చిబాబు, రాజలింగం, ప్రధాన కార్యదర్శిగా మరికంటి అయోధ్య, కోశాధికారిగా ముశం వీరస్వామి, సహాయ కార్య దర్శులుగా జటంగి వెంకన్న, ఎల్లాంల వెంకన్న, వల్లమల్ల ఇర్మియ, వల్లమల్ల రాజులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ జిల్లా నాయ కులు ముర్రుప్రసాదరావు, తండు సత్య నారాయణ, ఆశిరెడ్డి, ఎంపీటీసీ తండు రేణుక శ్రీనివాస్, విద్యాసాగర్, జటంగి గణేష్, జటంగి వెంకన్న, జటంగి సోమయ్య, నరేష్, లింగమల్లు, ఉప్పల్‌రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి కొండపల్లి వరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నేరేడుచర్లలో మధ్యాహ్నం భోజన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రిచేసిన వాగ్దానమైన మధ్యాహ్నం భోజన కార్మికుల గౌరవవేతనం పెంపు విషయంలో నేటి వరకు అతిగతీ లేదన్నారు.గత అక్టోబర్ నుండి పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాల్సిన మెనూ ఇంతవరకు పెంచలేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నాయన్నారు.కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని, మిగతా ఖర్చు విద్యార్థికి రూ.4.95 ఇస్తున్నారని, అవి ఏమాత్రం సరిపోవటం లేదన్నారు. ప్రభుత్వం కోడిగుడ్డుకు రూ.5 ఇస్తున్నదని, ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర ఆరు రూపాయల 50 పైసలు ఉన్నదని, ఆ భారం అంతా మధ్యాహ్న భోజన కార్మికుల మీద పడుతుందన్నారు.సబ్సిడీపై గ్యాస్ అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నభోజన కార్మికులు సీహెచ్.మంగమ్మ, ధనమ్మ, సోమమ్మ మొగిలిచర్ల రుద్రమ్మ, ముత్తమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదబీమాపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని వైకుంఠపురం గ్రామ పంచాయతీలో బుధవారం తక్కెళ్ళ నాగార్జున ఆధ్వర్యంలో ప్రమాదబీమాపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్బీఐ నేరేడుచర్ల బ్యాంకు మేనేజర్ ఫణికుమార్ మాట్లాడారు.కరోనా తర్వాత బీమాపై ప్రజలకు అవగాహన పెరిగిందన్నారు. ప్రతిఒక్కరూ విధిగా రూ.12 నుంచి రూ.1000లతో పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా కోరారు.సమాజంలోని ప్రతివర్గానికి బీమాను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.ఈ క్రమంలో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బీఐ అతి తక్కువ డబ్బుతో బీమాసౌకర్యం అందిస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలు, ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమాయోజన పథకాలు రూ.4 లక్షల వరకు ప్రయోజనాన్ని అందిస్తున్నాయన్నారు.దీని కోసం రూ.342 చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఆర్ఎం కృష్ణమోహన్, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్‌కుమార్, బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్, కర్రీ సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో అల్పాహారాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

నాగారం: మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అల్పాహారాన్ని సర్పంచ్ గట్టు నర్సింహారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ అందె జానప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థులకు బుధవారం అల్పాహారం ప్రారంభించారు.ఎస్వీఎస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత శ్రీనాథ్ సహకారంతో అల్పాహార కార్యక్రమాన్ని ఎంఈఓ ధారాసింగ్,ఎస్సై యాదవేందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ వెంకన్న, ఉపసర్పంచ్ సతీష్, హెచ్ఎం పుల్లయ్య, అజ్మీఉన్నీసా, రమాకాంత్, గోపిరెడ్డి, శంకర్,లింగయ్య పాల్గొన్నారు.



వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేయాలని ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

వ్యవసాయానికి 24గంటలవిద్యుత్‌సరఫరా చేయాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు మాట్లాడుతూ ఏసీడీ పేరుతో ప్రభుత్వం పరోక్షంగా విద్యుత్‌సంస్థలను అడ్డం పెట్టుకొని అదనపు విద్యుత్‌చార్జీలను వసూలుచేస్తుందన్నారు.దీని మూలంగా పేద మధ్యతరగతి ప్రజలపై, రైతాంగంపై అదనపు విద్యుత్ చార్జీలు పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఏసీడీ విద్యుత్‌చార్జీలు రద్దు చేయాలని కోరారు.అప్రకటిత విద్యుత్ విధానాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి,అరుణోదయ జిల్లా నాయకులు సంజీవ, ఏఐకేఎంఎస్ మండల నాయకులు డేగల వెంకటకృష్ణ, ఎర్ర ఉమేష్, పగడాల సుధాకర్‌రెడ్డి, నల్లగొండ నాగయ్య, దామర శ్రీను, బయ్యా రామచంద్రు, వెంకన్న,లింగయ్య, రమేష్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు వారి భూమిలో వేసిన పంటల రకాల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియచేసి పో ర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఏఓ పాలెం రజని అన్నారు.బుధవారం మండలపరిధిలోని తమ్మరబండలో వరి పొలా లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ పంటలో మొగిపురుగు, అగ్గితెగులు వంటి రోగాల నివారణకు పలుసూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి చాంద్‌బీ, రైతులు పాల్గొన్నారు.

బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఫిబ్రవరి 11న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ తిరుమలగిరి మండలకేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా పొలిటికల్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ నార బోయిన వెంకటయాదవ్, బహుజన కమ్యూనిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య మాట్లాడారు.ప్రస్తుతం బహుజన పొలిటికల్ సెంటర్ గా పనిచేస్తూ భవిష్యత్తులో ఒక పార్టీ నిర్మాణానికి అవసరమైన సన్నహాలను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండి.అబ్బాస్, ఎండి.రఫీ, కొమరన్న, లింగస్వామి, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

నవతెలంగాణ-నేరేడుచర్ల



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య, గర్భకోశ వ్యాధి చికత్స శిబిరం దిర్శించర్ల గ్రామంలో సర్పంచ్ మాగంటి.మాధవి సైదులు,నేరేడుచర్ల జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య కలిసి ప్రారంభించారు.మొత్తం 20జనరల్ కేసులు,25 దూడలకు నట్టలనివారణా మందులు,38 పశువులకు గర్భకోశ వ్యాధి సమస్యలను చూసి ఉచితంగా వైద్యపరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి బి.రవినాయక్, గరిడేపల్లి అధికారి డా.నాగేంద్ర, కల్మల్‌చెర్వు అధికారి డా. సురేష్, సిబ్బంది నర్సింహాచారి, సాబేర, భాస్కర్, గోపాలమిత్రలు రామయ్య, సైదులు, భుజంగరావు,గొర్రెకాపరుల సంఘం గ్రామఅధ్యక్షులు పార్ధనబోయిన సైదులు పాల్గొన్నారు.

11న బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సు

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 11న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలని బహుజన పొలిటికల్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ నార బోయిన వెంకటయాదవ్, బహుజన కమ్యూనిస్టు సూర్యాపేట జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య కోరారు. బుధవారం మండలకేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఈదురు వీరపాపయ్య, గంగారం, సదానందం, మల్లయ్య, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాలదయాకర్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో క్రైస్తవ నాయకులు కలిసి పరామర్శించారు.వారి ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ క్రైస్తవ నాయకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అడుగు జాడలో నిత్యం పార్టీ కోసం పాటుపడే గొప్ప నాయకులు, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ క్రైస్తవుల గౌరవ సలహాదారులు, ప్రముఖ న్యాయవాది దయాకర్‌రెడ్డి గుండె ఆపరేషన్ సక్సెస్ అయి ప్రాణాలతో బయటపడ్డారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇరుగు శ్యాంసన్, చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్‌రాజు, పోకలఅశోక్, ఆత్మకూర్‌ఎస్ మండలసీనియర్ పాస్టర్ రెవ.జలగంజేమ్స్, పాస్టర్ టి.కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల వద్ద సిమెంట్ బెంచీల ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం భక్తులకు తిరుమలగిరిలో కట్ట మైసమ్మ గుడి మరియు ఊళ్లో ముత్యాలమ్మ గుడి దగ్గర,సెంటర్‌లో దాత లయన్ డాక్టర్ సురేష్‌కుమార్‌యాదవ్ సహాయంతో నాలుగు సిమెంట్ బెంచీలు వేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జలగం రామ చంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐతా శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్,లయన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





కబ్జాదారులపై చర్య తీసుకోవాలని ఆందోళన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

25 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న తమ భూమిని ఇటీవల కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని కబ్జాదారుల నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితురాలు బండి సాలమ్మ వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రంలో సర్వేనెం. 396,397 లలో 3.26 ఎకరాల భూమి తమకు వారసత్వంగా వచ్చిందన్నారు. దీన్ని గత 25 ఏళ్లుగా తామే కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. తమన మామ అయిన బండి చంద్రయ్య నుంచి రావాల్సిన ఆ భూమి పొరపాటుగా పెద్ద మామ ఆయన బండి రంగయ్య కూతురు కానుగు అండాల పేరుమీద 1989-90లో మార్పిడి జరిగిందన్నారు. అప్పట్లోనే కానుగు అండాలకు రూ.21వేలు చెల్లించి సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు. భూప్రక్షాళన కార్యక్రమంలో 1బి సర్టిఫికెట్ కానుగు అండాలు కు ఇవ్వడంతో పట్టాదారుగా ఉన్న కానుగు అండాలు 2018లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులకు జిపిఏ చేసిందన్నారు.జిపిఏ పట్టా కలిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ సాగు భూమి మీదికి వచ్చి సాగు చేసుకుంటున్న పంటలను ధ్వంసం చేయడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులను ఆశ్రయిస్తే స్థానిక ఎస్సై తమనే బెదిరిస్తున్నాడని ఆరోపించారు.భూకబ్జా దారుల నుంచి తమ పట్టా భూమిని రక్షించాలని కోరారు.పోలీసులు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు.

. కోర్టు వివాదంలో ఉంది -తహసీల్దార్ శ్రీనివాసరాజ్

ఇట్టి భూమి కోర్టు వివాదంలో ఉంది. కోర్టు తీర్పు వెలువడే వరకు తాము ఏమి చేయలేము.పంటకు ధ్వంసం చేసే భయభ్రాంతులకు గురి చేస్తే పోలీసులను ఆశ్రయించాలి రక్షణ కల్పిస్తాం.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

• పద్మశ్రీ డాక్టర్ ఏఎస్.నారాయణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పట్టుదలతో చదివితే అందరూ ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ చైర్మెన్ పద్మశ్రీ డాక్టర్ ఏఎస్. నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు 80 రోజుల పాటు అల్పాహారం అందించే కార్యక్రమానికి ఆయన విరాళం అందించారు. బుధవారం ఆయా పాఠ శాలల్లో అల్పాహారం పంపిణీ ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుమూల పల్లెలో నిరుపేద కుటుంబంలో జన్మించిన తాను కష్టాలను కన్నీళ్లను దాటుకుంటూ దేశంలోని అత్యున్నత డాక్టర్ బీసీ.రాయ్ అవార్డు, పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నట్టు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ అద్భుతమైన ప్రతిభా పాటవాలు ఉంటాయన్నారు.నిరుపేద కుటుంబాల పిల్లలు ఎవరు చదువుకు దూరం కాకూడదన్నారు.లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించే పేద కుటుంబాల విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి తమ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని ప్రకటించారు.సంస్థాన్ నారాయణపురం సర్పంచి శిఖలం మెట్ల శ్రీహరి మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ నారాయణ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు డాక్టర్ ఏఎస్ నారాయణకు సర్పంచ్ కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాలకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, సుమిత్ర అధ్యక్షత వహించారు. సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులు చిలువేరు హరిప్రసాద్ చారి స్వచ్ఛంద సేవ కార్యకర్తలు ఆముదాల పరమేష్, శివారెడ్డి, లింగస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మార్ట్‌ను ప్రారంభించిన గూడూరు

నవతెలంగాణ- బీబీనగర్

మండలకేంద్రంలోని పోచంపల్లి రోడ్ మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన పీపుల్ మార్ట్ (సుపర్ మార్కెట్)ను బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ప్రారంభించారు. నారాయణరెడ్డిని సూపర్ మార్కెట్ నిర్వాహకులు రాజు నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి,గూడురు నరోత్తం రెడ్డి, తిరుమణి నరసింహ, నెల్లుట్ల సుధాకర్, ఎలిమినేటి సుమన్ రెడ్డి, ఎర్రబోతు నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

చీదేళ్ల నుండి మాదారం రోడ్డును వెంటనే పునరుద్ధరించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన చీదేళ్ళ గ్రామానికి తారు రోడ్డు వేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య డిమాండ్ చేశారు.బుధవారం గ్రామంలో పార్టీ సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు.మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీ అయిన చీదేళ్లకు మునగాల మండలం మాదారం నుండి తారు రోడ్డు వేసి చుట్టుపక్కల ప్రజల రహదారి ఇబ్బందిని తీర్చాలన్నారు.కొన్నేండ్ల కింద వేసిన రోడ్డు పూర్తి గుంతలమయమైనా నేటికీ రోడ్డు వేయకపోవడం విచారకరమన్నారు. చీదేళ్ల గ్రామానికి మండలపరిధిలోని ధర్మాపురం, రంగయ్యగూడెం, భక్తాలపురం, ఇతర గ్రామాల నుంచి బ్యాంకు పని మీద ప్రజలు, అధికారులు అందరూ కూడా ఇదే రోడ్డుగా వస్తున్నారన్నారు.ఏడు కిలోమీటర్లకు దాదాపు 45 నిమిషాలు టైం పడుతుందని వారు విమర్శించారు.రోడ్డును పునరుద్ధరించాలని గతేడాది సెప్టెంబర్ 23న కలెక్టర్‌కు పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందని, నేటికి అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు.ఈ నెల ఐదు నుండి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర జరుగుతున్నందున వేలమంది ప్రజలు ఈ రోడ్డు మీద రాకపోకలు కొనసాగిస్తారని, రోడ్డు బాగాలేనందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గ్రామశాఖ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, గుర్రం గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ నూతన భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని ఎల్లంకి గ్రామంలో హెచ్‌సీఎల్ కంపెనీ ఆర్థిక సహాయంతో నిర్మించనున్న అంగన్వాడి నూతన భవనానికి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వెల్లంకి గ్రామంలో 19 లక్షల రూపాయలతో అంగన్వాడీ కేంద్రం నిర్మిస్తున్న హెచ్‌సిఎల్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధికారులు, వార్డు సభ్యులు నాగేష్, భార్గవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలివ్వాలి

• బిల్లులు విడుదల చేయాలి నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-భువనగిరి

ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో జూన్ మాసంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులకు గౌరవ వేతనం నెలకు రూ.3వేలు పెంచినట్టు ప్రకటించిన విధంగా వారికి వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 4 నెలల బిల్లు, పెంచిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని గుంజ్ హైస్కూల్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా పాఠశాలలో వంట కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ, వంట కార్మికులు మాత్రం అర్ధాకలితో, అప్పుల బాధతో ఇబ్బందులకు గురి అవుతున్నారు. పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఏఐటీయూసీ నాయకులు సామల భాస్కర్, మధ్యాహ్న భోజన వంట కార్మికులు ముంతాజ్ బేగం, అనసూర్య గౌసియా, పర్వీన్, రాజమణి, లక్ష్మి, సంధ్య, నిర్మల, పారిజాత, లలిత, పుష్ప, విజయలక్ష్మి పాల్గొన్నారు.



నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో బుధవారం శ్రీ భవానీ శంకర స్వామి ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా జంగం శంకరయ్య,వైస్ చైర్మెన్ గా కొండం అశ్విన్ కుమార్, గౌరవాధ్యక్షులుగా దేశబోయిన బాలస్వామి,డైరెక్టర్లుగా కందుల మహేష్, జువ్వగాని రవి,పొన్నం రమేష్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,ఉప సర్పంచి కందుల నరేష్,రేపాక సందీప్ రెడ్డి,దేశబోయిన సూర్యనారాయణ,పంతంగి కిష్టయ్య,వార్డు మెంబర్లు చెవ్వ అశోక్, సిరికొండ జహంగీర్, దంతూరి రఘునాదం, నర్సింహ, భిక్షపతి, నర్సింహ, శంకర్, దయాకర్, యాదయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

రాజుకు పరామర్శ

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ రాజుకు మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో జరిగిన సంఘటనలో గాయపడినందుకు బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,వార్డు సభ్యులు రాజశేఖర్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ భర్త ఇంటిముందు భార్య ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేట

న్యాయం చేయాలంటూ భర్త ఇంటిముందు భార్య ధర్నా చేసిన సంఘటన బుధవారం జిల్లాకేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో జరిగింది.మార్కెట్‌లోని షేక్ మౌలానా ఇంటి వద్ద ఆయన భార్య షేక్ నిష్మ కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ నిష్మ మాట్లాడారు.2013 ఏప్రిల్‌లో నకిరేకల్ కు చెందిన షేక్ లతీఫ్, జుబేదా కుమార్తె షేక్ నిష్మాకు పెద్దల సమక్షంలో షేక్ మౌలానాతో వివాహం జరిగింది.పదేండ్ల నుండి భర్త అత్త,మామ, ఆడపడుచులు తనను వేధిస్తున్నారు.ఇటీవల కాలంలో తన భర్త అయిన మౌలానా ఖమ్మంకు చెందిన హుస్సేన్‌బీని వివాహం చేసుకొని హైదరాబాదులో కాపురం పెట్టాడు.తాను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తిని అని, భర్త తనకు దక్కే విధంగా న్యాయం చేయాలని కలెక్టర్‌కు,ఎస్పీకి ఆమె విజ్ఞప్తి చేశారు.తన భర్త రెండో వివాహాన్ని చేసుకున్నాడు కాబట్టి అతనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.ఈ కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రులు, సోదరుడు, కుటుంబ సభ్యులు, జన జాగృతి మహిళా సంఘం గోపమ్మ, సైదాబీ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన రోటరీ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గ్రీనరీ డే సందర్భంగా భువనగిరి ఖిల్లా రాక్ క్లైంబింగ్ స్కూల్ వద్ద రోటరీ క్లబ్ సభ్యులు బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు అధ్యక్షులు కరిపె నరసింగరావు కార్యదర్శి శెట్టి బాలయ్య యాదవ్, క్లబ్ ట్రైనర్ ఎన్నికల అధ్యక్షులు డాక్టర్ రఘు వెంకట సురేష్ , పలుగుల ఆగేశ్వర్, ఎన్నికల కార్యదర్శి కృష్ణమాచారి, డాక్టర్ పోరెడ్డి రంగయ్య , రాక్ క్లైంబింగ్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

యాదాద్రి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని సందర్శించిన విదేశీయులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్/యాదగిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరిశీలించడానికి వచ్చిన 19 మంది సభ్యులు గల నేషనల్ డిఫెన్స్ కాలేజి ప్రతినిధుల బృంద సభ్యులు బుధవారం శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. బృందంలో ఐదుగురు విదేశీయులు ఉన్నారు.ఆలయ విశిష్టతలు, ఆలయ పునర్నిర్మాణ రీతులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బృంద సభ్యులకు వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు దృఢ సంకల్పంతో ఈ కాలంలో ఎక్కడా లేని విధంగా నూటికి నూరు శాతం రాతి కట్టడాలతో, కృష్ణ శిలలతో నిర్మితమైన దేవాలయమని, ఆర్కిటెక్ పనులు అమోఘమని బృందం కొనియాడింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, నేషనల్ డిఫెన్స్ కాలేజీ నోడల్ లైజనింగ్ అధికారి వెంకట శరత్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



బిల్లులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణ పరిధిలోని బహదూర్ పేట ,సాయి గూడెం ప్రజలు నల్లా బిల్లులు, ఇంటి పన్నులు, వివిధ షాపుల లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గృహస్తులు, వ్యాపారస్తులుసకాలంలో పన్నులు చెల్లించకపోవడం కారణంగా పన్నులకి అదనంగా 2 శాతం వడ్డీ పడే అవకాశం ఉందన్నారు. దీంతో ప్రజలకు అధనపు భారం పడుతుందన్నారు. నల్ల ,ఇంటి,పన్నులు ,లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పొలాలను పరిశీలించిన ఏవో

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ళ రెవెన్యూ గ్రామ పరిధిలో రైతులు సాగు చేసిన పంట పొలాలను ఏవో బీ.కళ్యాణ్ చక్రవర్తి బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ప్రస్తుత యాసంగిలో సుమారుగా వరి 41,264 ఎకరాలలో రైతులు సాగు చేశారని తెలిపారు. మండలంలో వరినాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయని ముందుగా నాటువేసిన పొలాలు పిలక దశకు చేరుకున్నాయని తెలిపారు.

పంట పొలాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే.రమేష్, రైతు సమన్వయ సమితి మేంబర్ పాలకూరి మోహన్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పీసీసీ సభ్యులు కిషన్‌నాయక్

నవతెలంగాణ-చందంపేట



చందంపేట మండలం మానవత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పకీర తండాలో జరిగిన వివాహ వేడుకల్లో పిసిసి సభ్యులు నేనావత్ కిషన్ నాయక్, మాజీ జడ్పీ చైర్మన్ నేనావత్ బలు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రామావత్ జగన్ లాల్‌నాయక్‌లు పాల్గొని నూతన వధూవరలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, ఎంపీపీ పార్వతి చందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్ ,చందంపేట మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరావు నాయక్, ఎంపీటీసీ మంజుల మోతిలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ- దేవరకొండ

సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామదాసు, డివిజన్ అధ్యక్షులు రవికుమార్, మల్లేష్, చిన్న ముత్యాలు, అంకురి సతీష్, పాండు, కే.సతీష్, ప్రశాంత్, అనిల్‌కుమార్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిస్టులను, కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిస్టులు, కళాకారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, చిట్యాల మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్ అన్నారు. బుధవారం మండలానికి చెందిన ఆర్టిస్టులు శేపూరి రవీందర్‌తో పాటు ఆ పార్టీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడును మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో తమకు ప్రాధాన్యత నివ్వాలని విజ్ఞప్తి చేశారు. మారిన కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఆర్టిస్టులు కోరారు.

చిన్న జీయర్ స్వామి తీర్థ గోష్టి

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీష్మ ఏకాదశి పురస్కరించుకొని శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి బుధవారం మిర్యాలగూడ పట్టణంలో తీర్థ గోష్టి నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో చేపట్టిన కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ భగవత్పాదకులు రామానుజ పదంలో ప్రతి ఒక్కరు పయనించాలని, ఆయన మార్గదర్శకత్వం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలంతా సమదృష్టితో ఏ కోణ్ముఖులు కావాలని, కులము మతము వర్గ వర్ణ రూపాల్లో ప్రజల మధ్య విభేదాలు ఉండకూడదని తెలిపారు. అనంతరం ఎన్నెస్పీ క్యాంపు క్రీడా ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల చేత చిన్న జీయర్, అహోబిల జీయర్, దేవనాథ జీయర్ స్వాములు సామూహిక విరాట్ శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి, రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణచౌదరి, బండారు కుశలయ్య, గుడిపాటి శ్రీనివాస్, పైడిమర్రి సురేష్, రంగాలింగయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం శక్తితో ఎదగాలి

నవతెలంగాణ-చింతపల్లి



యువత స్వశక్తితో ఎదగాలని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం గొడుకొండ్ల వెంకటేశ్వర నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హరి కిడ్స్ వేర్ షాప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మట్లాడారు. యువతకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, టీవీఎన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవిశ్రీనివాస్, మాస భాస్కర్, బాదేపల్లి పులిరాజ్ గౌడ్, వింజమూరి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహా, మల్లోజు జగన్, రమావత్ కొండల్, కొండూరు శ్రీనివాస్, బోడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బింగి మహేష్‌కు పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని తొండలవాయ్ గ్రామానికి చెందిన పార్టీ యూత్ నాయకులు బింగి మహేష్, రెడిపల్లి రఘు అనారోగ్యంతో బాధపడుతు నల్లగొండ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం బుధవారం ఆస్పత్రిలో వారిని పరామర్శించి ప్రస్తుతా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆ గ్రామ సర్పంచ్ బింగి కొండయ్య, కొరివి శివరాం తదితరులున్నారు.

ఉత్కంఠ భరితంగా సాగుతున్న కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామంలో శ్రీ పార్వతి సమేత స్వయంభూ సోమేశ్వరస్వామి ఉత్సావాలలో భాగంగా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు రెండవ రోజు ఉత్కంట భరితంగా సాగుతున్నాయి. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని సరదాగా క్రీడాకారులతో కలిసి కాసేపు కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గెలుపు ఓటములను స్పూర్తిగా తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చెస్తుందన్నారు. బీఆర్ఎస్ మండల నాయకులు పల్లెబోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వెనిగడ్ల పీఏసీఎస్ చైర్మెన్ కేవీ.రామారావు, రాష్ట్ర యువ నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యాయాదవ్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొట్టే ఏడుకొండలు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గార్లపాటి శేఖర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, మోసంగి సర్పంచ్ కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ గార్లపాటి యాదమ్మ బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగెండ్ల కృష్ణారెడ్డి, రమవత్ రవికుమార్ నాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, షరీఫ్ సార్, గ్రామస్తులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం హౌసింగ్ బోర్డులో భీష్మ ఏకాదశి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సూదిని వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు చెన్నూరి వేణుగోపాలరావు, గోదాటి నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కన్నెగుండ్ల రంగయ్య, సహాయ కార్యదర్శి పోలా శ్రీనివాస్, తీగల రామాదేవి, కార్యనిర్వహణ కార్యదర్శి కాసుల సత్యమ్, కోశాధికారి కోనేటి శ్రీనివాస్, ఎదవెల్లి పద్మ, ఎర్రబెల్లి లక్ష్మి, మందడి విజయలక్ష్మి, లక్ష్మి సువర్ణ, రాపర్తి శ్రీనివాస్, భీమ్లా నాయక్, కర్నాటి మహేందర్, సముద్రాల నాగభూషణం, కొట్టేసైదులు, గార్లపాటి చంద్రశేఖర్ రెడ్డి, నూకల రాఘవరెడ్డి, పశ్య శ్రీనివాసరెడ్డి, గంధం సైదులు, మామిడాల ఉపేందర్ సామాజిక వేత్త, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

బుధవారం చింతపల్లి మండలంలోని జరిగిన పలు వివాహ వేడుకలలో దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఉన్నారు.

ఏఐకేఎంఎస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

ఏఐకేఎంఎస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జ్వాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా అంబటి చిరంజీవి, ఉపాధ్యక్షులుగా సిలువేరు జానయ్య, సహాయ కార్యదర్శిగా అంబటి వెంకటేశం, కోశాధికారిగా బిరెడ్డి సత్తిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పజ్జూరు ఉపేంద్ర, అనంతరెడ్డి, కల్లూరి అయోధ్య, దేవరకొండ జానీ తో పాటు మరో ఇద్దరు సభ్యులను కో ఆప్షన్ గా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంతో రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.

టీ వ్యాలెట్ వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సంక్షేమ శాఖల ద్వారా స్కాలర్‌షిప్‌లు పొందే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన టీ వాలెట్ వినియోగంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ఐటీ అసోసియేట్స్, సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సులభతరంగా స్కాలర్షిప్ అప్లికేషన్ విధానం, వాలెట్ వినియోగంపై విద్యార్థులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానంతరం 400 మంది విద్యార్థులు నమోదు చేసుకుని కొత్త ఎకౌంటు పొందినట్లు నిర్వాహకులు ఎంజీయూ స్కాలర్షిప్ బాధ్యులు వై.శేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, డైరెక్టర్ అడ్మిషన్స్ డాక్టర్ ఆకుల రవి, స్టేట్ ఐటీ సెల్ ప్రతినిధులు కృష్ణ, ఫణి, సంక్షేమ శాఖ ప్రతినిధులు మురళి, తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడితండా గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో పాల్గొని పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు కే.లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ .దసురు నాయక్, సర్పంచ్ నేనావత్ అంజలి రాంబాబు నాయక్, ఎంపీటీసీ రజిత, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, ఎంఈఓ మాతృనాయక్, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, మాజీ సర్పంచి మధు నాయక్, శంకర్ నాయక్, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3,4 న జాతీయ సెమినార్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మ్యాథమెటికల్ టెక్నిక్స్, అప్లికేషన్స్‌పై మార్చి మూడు, నాలుగు తేదీల్లో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరగనున్న జాతీయ సెమినార్ కరపత్రాన్ని బుధవారం యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రానికి మిగతా అన్ని విభాగాల పరిశోధనలకు, సేవలకు కీలకం అని పేర్కొన్నారు. ఇటువంటి జాతీయ సెమినార్ల ద్వారా మెరుగైన పరిశోధనలు జరిగి సమాజానికి ఉపయుక్తమైన సేవలు అందుబాటులోకి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ టూ వీసీ ఆచార్య అల్వాల రవి, సెమినార్ కోఆర్డినేటర్ డాక్టర్ హైమావతి, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ ప్రేమ్ సాగర్, డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ ఎన్. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరుపంగి శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర టీపీసీసీ కోఆర్డినేటర్ నెంబర్ ముద్దం నరసింహగౌడ్, మాధగున్ మహేష్‌గౌడ్, బేత వెంకటేష్, పంతంగి సుధాకర్, రమేష్, వెన్నమేని సుధాకర్‌రావు, మాధగోని కృష్ణయ్య, జిల్లా శంకర్, కార్య నరసింహ, బండి హనుమంతు, కారు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల పట్టణంలోని మూడవ వార్డుకు చెందిన నూనె లింగమ్మ చనిపోవడం జరిగింది. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివ్వాలర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, దాసరి నరసింహ కోమటి రెడ్డి అమరేందర్ రెడ్డి, సాగర్ల గోవర్ధన్ గంట శ్రీనివాస్ రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, గోలి భాస్కర్ నూనె శ్రీనివాసులు,వల్లమల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ మండలం కాకుల కొండారం గ్రామానికి చెందిన బీజేపీ దళిత మోర్చా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకీ నర్సింహ్మా తండ్రి అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు నాగం వర్షిత్‌రెడ్డి ఆయన ఇంటివద్దకు వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల మాజీ అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్, పట్టణ కార్యదర్శి పల్ రెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏడు బస్సులు సీజ్

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించని జిల్లా కేంద్రంలోని ఏడు బస్సులను సీజ్ చేసినట్లు జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి యాస సురేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం భువనగిరి బైపాస్ రోడ్డులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో జిల్లా కేంద్రానికి చెందిన మాంటిసోరి స్కూలుకు చెందిన మూడు బస్సులు, న్యూ డైమెన్షన్స్ కు చెందిన రెండు బస్సులు, విజ్ఞాన్ స్కూల్ కు చెందిన ఒక బస్సు, సాధన హై స్కూల్ కి చెందిన ఒక బస్సు సీజ్ అయిన వాటిలో ఉన్నాయి. కాగా ఏడు బస్సులు అగ్నిమాపక నిరోధ మిషిన్ లేకపోవడం, ఫస్ట్ ఎయిడ్ బాక్సో మెడిసిన్ కిట్టు లేకుండా ఉండటం, ఇన్సూరెన్స్ లేకుండా ఉండడం, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుండా ప్రయాణించడం, సీట్ల గురించి ఎక్కువమంది పిల్లలతో ప్రయాణం చేస్తున్న కారణాలతో సీజు చేసినట్లు తెలిపారు.

పంట పొలాల పరిశీలన

నవతెలంగాణ- రాజాపేట

రాజపేట మండలములో రాజపేట, నర్సాపూర్, బొందుగుల, కాల్వపల్లి తదితర గ్రామాలలో ఏరువాక శాస్త్రవేత్త మధు శేఖర్ , మండల వ్యవసాయ అధికారి మాధవి వరి పొలాలను పరిశీలించి కాండం తొలుచు పురుగు సూక్ష్మపోషకాలలోపం ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ మేక వెంకటేశ్వర్ రెడ్డి ,ఏ ఈ ఓ నారాయణ, రైతులు గాండ్ల నర్సింగరావు, మహిపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మండల సమైక్యను సందర్శించిన జీవనోపాదుల మిషన్ బృందం

నవ తెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ బృందం సభ్యులు బుధవారం మండల సమైక్య సమావేశం తీరును పరిశీలించారు. సంఘం సమావేశం, నిర్వహణ, పుస్తకాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, సిసిఎల్ రుణాలు, సభ్యురాలు ఆదాయ ను పెంచుకునే మార్గాల గురించి సమాఖ్య అధ్యక్షురాలు చినపత్తిని మేరీ , కోశాధికారి ఏ లక్ష్మి సభ్యులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ఉపేందర్ రెడ్డి , ఎన్నారైలు ఎన్ఆర్పి సభ్యులు ఆరోరా, అనిల్ శర్మ ఆర్కే సింగ్, ఎస్ సి ఆర్ పి ఆర్ వెంకట్, డి పి ఎం బి శ్రీనివాసులు, ఏపీఎంలు ఎస్కే జానీ మియా , భువనగిరి ఐకెపి ఎపిఎం గంట లింగయ్య యాదవ్, సత్యం సీసీలు అలివేలు, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

దళిత బంధు పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలి

నవతెలంగాణ-మోటకొండూరు

మతం పేరుతో సమాజంలో వైశమ్యాలను రెచ్చగొడుతూ నిత్యం దళితులపై దాడులు చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికీ దళితులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే దళిత బంధు పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తోంది తప్ప వారి సంక్షేమానికి ఏనాడు కృషి చేయట్లేదని ఆరోపించారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామన్న బిజెపి ప్రభుత్వం 8 సంవత్సరాలు గడుస్తున్నా గానీ వర్గీకరణ వుసే ఎత్తడం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక దళిత సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట అనుబంధ దేవాలయం పాతగుట్ట బ్రహ్మోత్సవాలు రెండో రోజు కొనసాగాయి. బుధవారం ఆలయంలో నిత్య ఆరాధనలు అనంతరం పారాయణుకులతో వేద పారాయణలు, మూలమంత్ర, మూర్తి మంత్ర ,అనుష్టానాలు చేశారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాన్ని పంచరాత్ర ఆగమ సాంప్రదాయాలతో ఆలయ ప్రధాన అర్చకులు ఆయన బృందం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిత్య ఆరాధన అనంతరం బేరిపూజ దేవత ఆహ్వానం కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.నరసింహమూర్తి , ఇన్‌చార్జి ఈఓ రామకృష్ణారావు ,ఉప కార్య నిర్వహణ అధికారి భాస్కర్ ,ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు ,పర్యవేక్షకులు రామారావు ,శ్రీకాంత్ ,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మోత్కూరు రిపోర్టర్ పై దాడి

- **ఇంటి మీదకు వచ్చి దాడి చేసిన మున్సిపల్ చైర్మెన్ భర్త అనుచరులు**
- **విలేకరిని కొట్టి, భార్య, తల్లి పట్ల అనుచిత ప్రవర్తన**
- **దాడిని ఖండిస్తూ కాంగ్రెస్ రాస్తారోకో**
- **రిపోర్టర్ పై దాడిని ఖండించిన సీపీఎం, బీజేపీ, బీఆర్ఎస్ఎస్, బీఎస్పీ**
- **దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **పోలీసులకు ఫిర్యాదు చేసిన రిపోర్టర్**

నవతెలంగాణ- భువనగిరి

నవ తెలంగాణ మోత్కూరు రిపోర్టర్ అవిశెట్టి యాదగిరిపై బుధవారం బీఆర్ఎస్ లీడర్ అనుచరులు దాడికి పాల్పడ్డారు. నలుగురు వ్యక్తులు బుధవారం మధ్యాహ్నం సమయంలో రిపోర్టర్ ఇంటి మీదకు వెళ్లి మా లీడర్ పై వార్తలు రాస్తావా అంటూ దుర్భాషలాడుతూ రిపోర్టర్ పై దాడికి పాల్పడ్డారు. అడ్డు వచ్చిన రిపోర్టర్ భార్య, తల్లి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ తోసేశారు. ఆ సంఘటనను వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. వివరాల్లోకి వెళితే... మోత్కూరు మున్సిపాలిటీలో అధికార మున్సిపల్ చైర్మన్ భర్త ఏకపక్షంగా వ్యవహరిస్తుండటంతో కౌన్సిలర్లు చైర్మన్ భర్త తీరుపై అసంతృప్తితో ఉన్న విషయాన్ని నవ తెలంగాణ రిపోర్టర్ 'మున్సిపల్ చైర్మన్ భర్త వర్సెస్ కౌన్సిలర్లు' అన్న శీర్షికన 'నవ తెలంగాణ' బుధవారం కథనం ప్రచురించింది. ఈ కథనం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం, మున్సిపాలిటీలో జరుగుతున్న విషయాలు, కౌన్సిలర్లు అసంతృప్తితో ఉన్న విషయం కథనంలో వాస్తవంగా ఉందని బీఆర్ఎస్ లీడర్లతో సహా అన్ని పార్టీల లీడర్లు, పాఠకులు అభినందించారు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం సమయంలో రెండు బైకులపై నలుగురు వ్యక్తులు రిపోర్టర్ యాదగిరి ఇంటి మీదకు వచ్చారు. ఆ వ్యక్తులు ఇంటికి రావడంతోనే మేఘారెడ్డిపై వార్త ఎలా రాస్తావని, రాయడానికి నువ్వెవరని, మతి స్థిమితం లేకుండా వార్త రాసినట్టు సోషల్ మీడియాలో పెట్టమంటూ దబాయించారు. రాసిన వార్తపై చైర్మన్ భర్తనో, కౌన్సిలర్లనో ఖండన ఇవ్వమనండి..అది రాస్తా అని సమాధానం చెప్పగా నువ్వెంత, నీస్థాయి ఎంత అంటూ దాడికి దిగారు. అడ్డు వచ్చిన రిపోర్టర్ భార్య, తల్లి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిని తోసేయడంతో కింద పడ్డారు. ఇంతలో ఆ బజారులో ఉన్నవారంతా బయటకు వచ్చి వారిని అడ్డుకుని పట్టుకునే ప్రయత్నం చేయగా అక్కడి నుంచి జారుకున్నారు. దాడికి పాల్పడిన సంఘటనపై రిపోర్టర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా నవ తెలంగాణలో రాసిన కథనాన్ని మున్సిపల్ చైర్మన్ భర్తగాని, కౌన్సిలర్లు గాని ఖండించకపోవడం గమనార్హం.



దాడిని ఖండిస్తూ కాంగ్రెస్ రాస్తారోకో

రిపోర్టర్పై దాడిని ఖండించిన సీపీఐ(ఎం), బీజేపీ, బీఆర్ఎస్ఎస్, బీఎస్పీ

నవ తెలంగాణ మోత్కూరు విలేకరి యాదగిరిపై బీఆర్ఎస్ లీడర్ అనుచరుల దాడిని ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ, సీపీఎం, బీసీ రిజర్వేషన్ సాధన సమితి, బీఎస్పీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను వెలికితీసే విలేకరులపై దాడులు చేయడంహేయమైన చర్య అని, వార్తా కథనం రాసినప్పుడు ఏదైనా తప్పుడు సమాచారం రాస్తే ప్రజాస్వామ్య బద్ధంగా ఖండించాలి తప్ప రిపోర్టర్లపై దాడులకు పాల్పడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే రిపోర్టర్లపై దాడులు మంచి సంస్కృతి కాదని, ప్రజాస్వామ్యవాదులంతా దాడులను తీవ్రంగా ఖండించాలని న్యాయవాది పర్రెపాటి యుగంధర్ అన్నారు. దాడికి గురైన రిపోర్టర్ యాదగిరిని, కుటుంబ సభ్యులను ఆయా పార్టీల నాయకులు ఇంటికి వెళ్లి పరామర్శించి సంఘీభావం ప్రకటించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మండల, పట్టణ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, నాయకులు కారుపోతుల శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పురుగుల నర్సింహ, బాలరాజు, కారుపోతుల వెంకన్న, పి.ప్రశాంత్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు, నాయకులు కొణతం నాగార్జునరెడ్డి, బయ్యని చంద్రశేఖర్, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, మరాటి అంజయ్య, ఆరె శ్రీనివాస్, కొప్పుల మధు, యాకేష్, తిరుమలేష్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీఎస్పీ జిల్లా నాయకుడు ఎర్రవెల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ యాదగిరి పై దాడి చేసిన వారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి

ఆలేరురూరల్ :మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన అవిశెట్టి యాదగిరి నవతెలంగాణ పత్రికలలో బుధవారం రోజున మోత్కూర్ మున్సిపాలిటీలో జరుగుతున్నటువంటి రాజకీయ పరిణామాలను చైర్మన్ భర్త వర్సెస్ కౌన్సిలర్లుఅనే శీర్షిక తో వార్తా కథనం ప్రచురించారని చేయిర్మెన్ భర్త తన అనుచరుల తో అతనిపై దాడి చేయించడం హేయమైన చర్యని ప్రశ్నిస్తే దాడి చేసి బెదిరించే విష సంస్కృతిని ప్రోత్సహించడం మంచి పరిణామం కాదని. జిల్లా ప్రధాన కార్యదర్శి జూకంటి అనిల్ మండిపడ్డారు ఇటువంటి చర్యలను టి యు డబ్ల్యూ జె ఎచ్ 143 తరుపున తీవ్రంగా ఖండింస్తున్నం అన్నారు .దాడికి పాల్పడిన వారిపై ప్రోత్సహించిన వారిపై కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ వారిని డిమాండ్ చేశారు.

చాకలీ ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠ భూమి పూజ

నవతెలంగాణ-అడ్డగుడూర్

మండల పరిధిలోని లక్ష్మీదేవి కాలువ గ్రామంలో చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం రాష్ట్ర సంఘ అధ్యక్షులు స్వగ్రామంలో వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కోసం పూజ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక చైర్మెన్ అమనగంటి సైదులు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ మన రజక కులంలో పుట్టినటువంటి ఒక యోధురాలు ఆమె బాటలో అందరం నడవాలన్నారు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి మాడరాజు యాకయ్య మాట్లాడుతూ హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేరెళ్ల విజయ్ కుమార్ , రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు రామచందర్ రాజు. ప్రొఫెసర్ అక్కినపల్లి పున్నయ్య, రజకుల ఉద్యోగ సంఘాల గ్రామ అధ్యక్షుడు పొన్నాల, నరసయ్య ,ఉపాధ్యాయులు చెరుకు శ్రీశైలం, పున్నాల సత్తయ్య, చెరుకు సింహాద్రి , సిద్దుల నిరంజన్, గ్రామ సర్పంచ్ నారగోన అంజయ్య గౌడ్, ఎంపిటిసి చిగుళ్ల ఉపేంద్ర, అడ్డగురు మండల సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జిగా బండారు రవివర్ధన్

నవతెలంగాణ - భువనగిరి

బీఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జిగా బండారు రవి వర్ధన్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ బుధవారం నియమించారు. గతంలో భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించిన బండారు రఘువర్ధన్ కి పధోన్నతి కల్పించి జిల్లా బాధ్యతలుగా అవకాశం కల్పించారు. తన నియామక పత్రానికి కృషిచేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాడి రాజు కి నల్గొండ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఉప్పల జాంగిర్ కి జిల్లా నాయకులు కొండమడుగు రాజు కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా కృసాన్ నవీన్ యాదవ్ అసెంబ్లీ కోశాధికారి బందరు జహంగీర్ జిల్లా నాయకులు వస్తుబల శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

రాష్ట్ర ఆయిల్ ఫామ్ పేడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

రైతులకు ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ పేడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో 24 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు లాభసాటి వ్యవసాయం చేసేందుకు నూతన పంటలు, పద్ధతులను అనుసరించాలని అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు చేసిన ప్రతి రైతు 30 ఏండ్ల వరకు తక్కువ శ్రమతో ఎక్కువ లాభం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కాయితి రమేష్, ఎంపిటిసి బద్దం కొండల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గుండెబోయిన రూపమ్మ, నాయకులు అయోధ్య యాదవ్, మాజీ సర్పంచ్ జక్కిడి రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి బద్దం పాండు రెడ్డి, నాయకులు రాంరెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేష్, కిష్టయ్య, అండమ్మ తదితరులు పాల్గొన్నారు.



పగుళ్లు పడిన రోడ్డుకు మరమ్మతులు

- **నవతెలంగాణ కథనానికి స్పందన**

నవతెలంగాణ -రామన్నపేట

తార్ రోడ్డు వేసిన పది రోజులకే పగుళ్లు అని నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు బుధవారం మండల కేంద్రంలో లక్ష్మీ ప్రసన్న పెట్రోల్ బంక్ వద్ద నిట్ట నిలువుగా పగుళ్లు పడిన రోడ్డును పూర్తిగా తొలగించి, తిరిగి తారు వేసి నూతన రోడ్డుకు మరమ్మతులు చేసి రవాణాకు యోగ్యంగా మార్చారు.





కాంగ్రెస్ గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని హెూంమంతాలపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ మెంబర్ కేతావత్ భీల్యా నాయక్ హాజరై మాట్లాడారు. అందరూ కలిసికట్టుగా సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. హెూంమంతాలపల్లి గ్రామశాఖ అధ్యక్షులుగా వంగాల రమేష్ ,ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ శేఖర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నల్ల ముత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగ భూషణం, ఎంపీపీ కొండూరు భవాని పవన్,మాజీ మండల అధ్యక్షులు అంగిరేకుల గోవర్దన్, మాజీ ఎంపీపీ రవి నాయక్, మల్లేష్, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలం కలిగిన వారికి ఐదు లక్షల రూపాయల నగదు, ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అనేకమంది పేద ప్రజలు గత 20 సంవత్సరాలుగా నల్లగొండ పట్టణంలో అద్దెకి ఉంటూ వివిధ వృత్తి పనులను చేస్తూ వచ్చే తక్కువేతనంతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నారని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇండస్ట్రీలో ఉన్న వారికి 5 లక్షల రూపాయలు నగదు ఇస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు.ఇచ్చిన హామీలమే వెంటనే నెరవేర్చాలని, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు అందజేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నల్గొండ పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, నాయకులు విశ్వనాథన్ లెనిన్, పబు వీరస్వామి, ముండ్ల ముత్యాలు, గిరి రమ, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మందడి నర్సింహారెడ్డి మృతి సీపీఐకి తీరనిలోటు

నవతెలంగాణ -చండూర్

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడి నరసింహారెడ్డి (54)మృతి చెందడం సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం ఆయన నర్సిరెడ్డి మృతదేహనికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. మంద నరసింహ రెడ్డి మృతికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్ల వెంకట్రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, చండూరు, మర్రిగూడెం, మునుగోడు, నారాయణపూర్, చౌటుప్పల్ మండల కార్యదర్శిలు పాల్గొని సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

నేడు వైస్ ఎంపీపీ మందడి నరసింహారెడ్డి అంత్యక్రియలు

నేడు వైస్ ఎంపీపీ మంద నర్సింహారెడ్డి అంత్యక్రియలు ఉదయం 10 గంటలకు పుల్లెంల గ్రామంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు హాజరు కానున్నారు.

ఉద్యోగులను వంచించిన కేంద్రప్రభుత్వం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని స్వల్పంగా పెంచి మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట పేరుతో ప్రచారం చేసుకోవటం సమంజసం కాదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోవర్ధన్ అన్నారు. బుధవారం ఆయన కేంద్ర బడ్జెట్‌పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పాత, కొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాత పన్ను విధానాన్ని ఎత్తివేయటానికే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. పరోక్ష పన్నుల ద్వారా వేతనాలనుండి ఆదాయాన్ని రాబట్టుకుంటున్న ప్రభుత్వం వేతనాలపై భారీగా పన్ను వేయటమే అర్థరహితం. కార్పోరేట్లు, ధనికులకు అధిక పన్ను రాయితీ ఇచ్చిన ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి ఉద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం కలిగించలేదు. కొత్త పన్ను విధానంలో పన్ను రాయితీ రూ 5.00 నుండి రూ 7.00 లక్షలకు పెంచారు కానీ కొత్త విధానంలో ఎలాంటి మినహాయింపులు ఉండవు. అధికాదాయ వర్గాలకు మాత్రమే ఇది కొంత మేరకు ఉపయోగకరం. తక్కువ వేతనాదాయ వర్గాలు వినియోగించుకుంటున్న పాత పన్ను విధానం లో స్టాండర్డ్ డిడక్షన్ రూ 2.50 లక్షల నుండి రూ 3.00 లక్షలకు పెంచటం నామ మాత్రమే. పొదుపు మొత్తాలపై రాయితీని రూ 1.50 లక్షలను అలాగే కొనసాగించారు. 2014 కు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిజెపి డిమాండ్ చేసిన స్టాండర్డ్ డిడక్షన్ రూ 5.00 లక్షలు గానీ పొదుపు మొత్తాలపై రూ 3.00 లక్షలకు పెంచాలన్న డిమాండ్ కానీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ళ తర్వాత కూడా అమలు చేయలేదు. స్లాబు రేట్లు సవరణ కూడా స్వల్పంగానే ఉంది. ఈ బడ్జెట్ ద్వారా ధరలు ఏమాత్రం తగ్గే అవకాశం లేదు. గృహ నిర్మాణానికి ప్రోత్సాహం లేదు. మొత్తంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన బడ్జెట్ సగటు వేతన జీవులకు ఏమాత్రం సంతృప్తిని కలిగించలేదని కుకుడాల గోవర్ధన్ అభిప్రాయ పడ్డారు.

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వం లక్ష్యం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వం లక్ష్యం అని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్న నారాయణ పురం గ్రామంలో,రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తో కలసి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. మానవ శరీరం లో అన్నిటి



కంటే ప్రధానమని తెలిసి కూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతం గా చూపు కోల్పోతున్న లక్షలాది మంది ని చైతన్య పరిచే,అదుకోవాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుండి పుట్టినదే కంటి వెలుగు కార్యక్రమం అని పేర్కొన్నారు. తెలంగాణ లో కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం దేశం మొత్తానికి వెలుగు నిస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి వైస్ఎం పీపీ కల్లూరి యాదగిరి గౌడ్, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి ఆ గ్రామ సర్పంచ్ కొత్త నరసింహ వైద్యాధికారులు సారా సుల్తానా, మనిషా, సంతోషి, క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మండలబూత్ కమిటీల పరిశీలన

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ డాక్టర్ పల్సాటి వెంకట్ రెడ్డి బీజేపీ మండల ఇన్చార్జి సురేందర్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గడ్డం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మాడుగులపల్లి, గుర్రప్పగూడెం, చిరుమర్తి పోరెడ్డి గూడెం గ్రామాలలో బుధవారం బూత్ కమిటీలు పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎన్నారై డాక్టర్ వెంకట్‌రెడ్డి, మండలం ఇన్చార్జి సురేందర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మ కంటి నరసింహ, మండల ఇన్చార్జి సురేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి గడ్డం వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జాన్ రెడ్డి, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలకు సౌండ్‌బాక్స్ అందజేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలోని ఉన్నటువంటి కేజీబీవీ గురుకుల పాఠశాలకు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సౌండ్ బాక్స్ మైకును ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా తమ లక్ష్యాన్ని ఎంచుకొని చదువుతూ ముందుకు వెళుతూ తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యేకతలు తీసుకురావాలని అన్నారు. వీరి వెంట వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్ తిప్పర్తి రాధా ,పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, విమల, కమల, ఉపసర్పంచ్ మంగ్యా నాయక్, సేవ నాయక్, అంజి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బేటి పడావో బేటి బచావో

నవతెలంగాణ-నార్కట్ పల్లి

ఐసిడిఎస్ అక్కినపల్లి సెక్టార్ పరిధిలో గల నెమ్మని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు . అక్రమ రవాణా గురించి, బాల్యవివాహాలు, లింగ వివక్షత, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు., ప్రతిజ్ఞ చేసి ర్యాలీ తీశారు .ఈ కార్యక్రమంలోఐసిడిఎస్ సూపర్ వైజర్ అంజలి, అంగన్ వాడీ టీచర్లు ఎస్ వి: రమాదేవి ,దేవేంద్ర, పద్మ ,హైస్కూల్ టీచర్స్,పాల్గొన్నారు

కేవీపీఎస్ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కుల వివక్ష పోరాట సమితి నూతన క్యాలెండర్, డైరీని ఎస్ఐ నరేష్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగా సామాజికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందని, కేవీపీఎస్ దళిత, గిరిజన, చట్టాల సమాచారంతో డైరీ, క్యాలెండర్, తీసుకురావడం అభినందనీయమన్నారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి బొంగర్ల యల్లయ్య మాట్లాడుతూ ప్రపంచ చరిత్రగతిని మార్చిన కార్ల్ మార్క్స్ జీవిత లక్ష్యమైన దోపిడీ లేని సమాజాన్ని ప్రపంచంలో ఎక్కడా లేని దుర్మార్గమైన కుల వ్యవస్థను రూపు మాపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ మార్గదర్శకంలో సామాజిక ఉద్యమాలు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, పోతేపాక సాయి, దర్శనం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని భగవద్గీతా మందిర రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం మూడవ రోజు ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజర య్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి రూ. 50 వేలు విరాళాన్ని అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గీతా మందిరం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



విద్యకు అధిక ప్రాధాన్యం

నవతెలంగాణ-కట్టంగూరు

విద్యారంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అధిక ప్రాధాన్యతనిచ్చి పాఠశాలల అభివృద్ధికి నిధులను కేటాయించారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా 9 లక్షల 70 వేల రూపాయల నిధులతో మరమ్మతులు చేసిన పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయికి తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలో 20 లక్షల ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించినున్న గ్రామపంచాయతీ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి తరాల బలరాములు, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, ఎంపీటీవో పోరెల్ల సునీత, ఎంఈఓ మేక నాగయ్య, ఏఈ వెంకట నరసయ్య, సర్పంచ్ సూరారపు ప్రియాంక, ఎంపీటీసీ నల్లమాద వీరమ్మ, ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సంతాపం

నవ తెలంగాణ - చండూర్

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వైస్ ఎంపీపీ మంద నర్సింహారెడ్డి(54) మృతి పట్ల బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భౌతిక పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య యోజన పథకం కార్యక్రమంను మంగళవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు శివనేనిగూడెం గ్రామంలో నిర్వహించారు. ఐదు లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యాన్ని అందించే పథకం కింద లబ్దిదారుల కేవైసీ ని నమోదు చేయించారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, బీజేవైఎం నియోజకవర్గ నాయకుడు గుండాల నరేష్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు చేపూరి రవీందర్ హాజరయ్యారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, మాస శ్రీనివాస్ ఇతర నేతలు పాల్గొన్నారు.